'రాజ్య సంస్కరణ' ఈ-పేపర్ కోసం ఇక్కడ స్కాన్ చేయండి..

రాజ్య సంస్కరణ

TGBIL/26/A6717 RAJYA SAMSKARANA తెలుగు దినపత్రిక

www.rajyasamskarana.com

'రాజ్య సంస్కరణ' ఈ-పేపర్ కోసం ఇక్కడ స్కాన్ చేయండి..

మేడ్చల్ మల్కాజిగిరి ‖ సంపుటి : 1 ‖ సంచిక : 54 ‖ గురువారం ‖ 8.10.2026 ‖ పేజీలు : 8 ‖ వెల రూ. 2

Medchal Malkajgiri ‖ Volume: 1 ‖ Issue: 54 ‖ Thursday ‖ 8.10.2026 ‖ Pages: 8 ‖ Rate: 2



అమెరికా లెక్కలు మారుతున్న వేళ..

భారత్ ఇక తన బలాన్నే నమ్ముకోవాలా?

చైనా నీడ కాదు.. సొంత బలమే విలువ

అమెరికా-చైనా రాజీ.. భారత్‌కు న్యూ వార్నింగ్

ఒకప్పుడు చైనాను ఎదుర్కొనే అమెరికా వ్యూహంలో భారత్ కీలక భాగస్వామి. ఇప్పుడు అదే అమెరికా.. చైనాతో చర్చల బల్లపై తన భాగస్వాముల ప్రయోజనాలను కూడా బేరసారాల సాధనంగా ఉపయోగించుకుంటోందా? తైవాన్‌కు భారీ ఆయుధాల సరఫరా నిలిచిపోవడం ఈ ప్రశ్నను మరింత పదునెక్కించింది. అరుదైన ఖనిజాల విషయంలో చైనా చూపించిన ఒత్తిడి ముందు వాషింగ్టన్ తన లెక్కలు మార్చుకోవాల్సి వచ్చింది. అదే సమయంలో భారత్‌పై సుంకాల విషయంలో అమెరికా వెనక్కి తగ్గని తీరు మరో వాస్తవాన్ని బయటపెట్టింది. చైనా చేతిలో ఉన్న వ్యూహాత్మక ఆయుధం.. భారత్ చేతిలో ఉందా? ఇప్పటివరకు అమెరికా-చైనా మధ్య పెరిగిన ఉద్రిక్తత భారత్ ప్రాధాన్యాన్ని పెంచింది. కానీ ఆ ఉద్రిక్తత తగ్గితే? భారత్ విలువ కూడా తగ్గిపోతుందా? అసలు ప్రమాదం ఇక్కడే ఉంది. అమెరికా మనల్ని ఎంత విలువైన భాగస్వామిగా చూస్తుందన్నది కాదు.. ప్రపంచం మనల్ని ఎంతగా అవసరపడేలా మనం ఎదిగామన్నదే అసలు ప్రశ్న. హిందూ మహాసముద్రం నుంచి రక్షణ తయారీ వరకు, భారీ మార్కెట్ నుంచి సాంకేతిక శక్తి వరకు భారత్ వద్ద ఎన్నో బలాలు ఉన్నాయి. మరి వాటిని బేరసార శక్తిగా మార్చుకోగలమా? వాషింగ్టన్ లెక్కలు మారుతున్న వేళ.. న్యూఢిల్లీ తన లెక్కలు మార్చుకోవాల్సిన సమయం వచ్చిందా?



ఆందోళనకు పది రోజుల ముందే అనుమతి కోరామన్న సీజేపీ

జంతర్‌మంతర్ నిరసనపై పోలీసుల ఆంక్షలు

ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద అక్టోబర్ 10న నిరసన చేపట్టేందుకు తాము పది రోజుల ముందుగానే పోలీసులకు సమాచారం ఇచ్చామని సీజేపీ తెలిపింది. సీజేపీ కోకన్వినర్ సౌరవ్ దాస్ పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌లో నిరసనకు సంబంధించిన లేఖను సమర్పించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో ఈ ఆందోళన నిర్వహించనున్నట్లు పార్టీ పేర్కొంది. అయితే ఢిల్లీ పోలీసులు మాత్రం జంతర్‌మంతర్‌లో నిరసనలకు ముందస్తు అనుమతి తప్పనిసరని స్పష్టం చేశారు. (వివరాలు 3లో..)



ఢిల్లీలో కుప్పకూలిన భవనం..విషాదం

శిథిలాల కింద ఇద్దరు చిన్నారులు, గర్భిణి మృతి

ఢిల్లీలోని సీమాపురి ప్రాంతంలో బుధవారం బహుళ అంతస్తుల భవనం కుప్పకూలిన ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ ప్రమాదంలో ఇద్దరు చిన్నారులు, ఓ గర్భిణి మహిళ ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. మరో ఎనిమిది మంది గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. భవనం కూలిన వెంటనే భారీ శబ్దంతో పరిసరాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న ఢిల్లీ అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో భవనం కూలినట్లు అధికారులు తెలిపారు.



సీఈసీపై రాహుల్ సమరం, అరెస్ట్

- ఓటర్ల జాబితా వివాదం ముదిరిన వేళ రగడ
- ఢిల్లీలో ప్రతిపక్షాల పోరాటం
- నిరసనలకు రాహుల్ నాయకత్వం

ఢిల్లీలో ఎన్నికల సంఘం తీరుపై కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేపట్టిన ఆందోళన మరింత ఉత్కంఠకు దారితీసింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి ఎంపీలు చేపట్టిన నిరసనలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా పాల్గొన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) లో అక్రమాలు జరిగాయని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని రాహుల్ స్పష్టం చేశారు. (వివరాలు 3లో..)

రాహుల్ తరలింపులో ట్విస్ట్..

• బస్సు టైర్ పంక్చర్ • అడ్డుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు, హైడ్రామా

జ్ఞానేశ్ రాజీనామా వరకు పోరాటం

ఓటు హక్కు పరిరక్షణే లక్ష్యం

పోరాటం ఆపం.. వెనక్కితగ్గం

మోదీ అమిత్ షా ఆపలేరన్న రాహుల్



ఎన్నికల సంఘం తీరుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసే వరకు తమ నిరసనలు ఆగవని స్పష్టం చేశారు. ఇది కేవలం రాజకీయ పోరాటం కాదని,దేశంలో అత్యంత పవిత్రమైనదిగా భావించే ఓటు హక్కును కాపాడేందుకు జరుగుతున్న పోరాటమని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఓటర్ల జాబితా, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతపై తమకు ఉన్న అనుమానాలకు సమాధానాలు వచ్చే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఆయన తేల్చిచెప్పారు. (వివరాలు 3లో..)

రాహుల్‌కి సంఘీభావంగా నిరసనలో సీఎం

సీఈసీ రాజీనామాకు డిమాండ్



రాహుల్ గాంధీ చేపట్టిన నిరసనకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంఘీభావం ప్రకటించారు. ఎన్నికల వ్యవస్థను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ పార్టీపై ఉందని ఆయన అన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యానికి అత్యంత కీలకమైన ఓటు హక్కును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణపై అనుమానాలు వ్యక్తమవుతున్న సమయంలో కేంద్ర ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరుపై ప్రతిపక్షాలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని ఆయన తెలిపారు. రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆందోళన కేవలం కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అంశం కాదని, దేశ ప్రజాస్వామ్య పరిరక్షణకు సంబంధించిన పోరాటమని రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉండేలా ఎన్నికల సంఘం పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వంపై కూడా ఆయన విమర్శలు చేశారు. ప్రజాస్వామ్య సంస్థల స్వతంత్రతను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా పోరాటం కొనసాగిస్తుందని చెప్పారు. రాహుల్ గాంధీ నిరసనకు తెలంగాణ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు మద్దతుగా నిలిచారు.సీఈసీ రాజీనామా డిమాండ్ రాజకీయంగా మరింత తీవ్రరూపం దాల్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

మద్యం ఆదాయంతో ఖజానా నింపుకుందెవరు!?

• హరీశ్ రావుకు మంత్రి జూపల్లి కౌంటర్



మాజీమంత్రి హరీశ్‌రావు చేసిన విమర్శలకు మంత్రి జూపల్లి కృష్ణారావు ఘాటుగా స్పందించారు. మద్యం విక్రయాల ద్వారా వచ్చిన ఆదాయంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఖజానా నింపుకొందంటూ చేస్తున్న ఆరోపణలను ఆయన తప్పుబట్టారు.మద్యం అమ్మకాల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏం జరిగిందో ప్రజలకు తెలుసని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మాట్లాడే ముందు గత పాలనలో తీసుకున్న నిర్ణయాలను గుర్తు చేసుకోవాలని హరీశ్‌రావుకు సూచించారు. ప్రభుత్వ ఆదాయ మార్గాలపై విమర్శలు చేయడం సులభమే కానీ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నిర్వహించడం అంత సులభం కాదని జూపల్లి వ్యాఖ్యానించారు. (2లో..)



కరెంట్ సంక్షోభంపై హరీశ్ ఫైర్

- భట్టి సమాధానాలివ్వకుండా వెళ్లిపోయారంటూ విమర్శలు
- రూ.5,420 కోట్ల భారంపై ప్రశ్నలు

తెలంగాణ విద్యుత్ పరిస్థితిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు తీవ్ర ఆరోపణలు చేశారు. విద్యుత్ వినియోగదారులపై ఎటూ అప్ చార్జీల పేరుతో రూ.5,420 కోట్ల భారం మోపుతున్నారని, దీనిపై బీఆర్ఎస్ ప్రశ్నలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమాధానం చెప్పలేదని విమర్శించారు. ప్రజలపై అదనపు భారాన్ని ఉపసంహరించుకుంటారని భావించినా నిరాశే ఎదురైందన్నారు. (వివరాలు 2లో..)



పాతికేళ్లలో మోదీ ఏం చేశారు!?

సుదీర్ఘ పాలనకు కొలమానం ఏమిటి?

2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రారంభమైన నరేంద్ర మోదీ రాజకీయ ప్రస్థానం.. 2014లో దేశ ప్రధానిగా మారిన తర్వాత మరో స్థాయికి చేరింది. 2026 అక్టోబర్ 7తో ప్రభుత్వాధినేతగా ఆయనకు 25 ఏళ్లు పూర్తయ్యాయి. గుజరాత్ నుంచి ఢిల్లీ వరకు సాగిన ఈ సుదీర్ఘ ప్రయాణంలో అభివృద్ధి, సంక్షేమం, సంస్కరణలు, జాతీయ భద్రత, మౌలిక వసతులు, డిజిటల్ పాలన వంటి అంశాలు మోదీ పాలనలో ప్రధాన గుర్తులుగా నిలిచాయి. అయితే అసలు ప్రశ్న ఒక్కటే.. మోదీ అధికారంలో ఉన్న కాలంలో తీసుకొచ్చిన మార్పులు ఆయన తర్వాత కూడా దేశాన్ని ప్రభావితం చేసేంత శాశ్వతమైనవిగా మారాయా? (వివరాలు 3లో..)

25 ఏళ్ల పాలనే సాక్ష్యం



అభివృద్ధి చేసి చూపించాం

- లక్ష్యాలు చేరుకునే ధైర్యం
- ప్రధాని మోదీ సందేశం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజకీయ ప్రస్థానంలో కీలక మైలురాయిని చేరుకున్నారు. ప్రజాప్రతినిధిగా, ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా ఆయన 25 ఏళ్ల ప్రజా జీవితాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ అభివృద్ధిపై తన దృష్టిని మరోసారి స్పష్టం చేశారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలంటే కేవలం లక్ష్యాలు నిర్దేశించుకోవడం సరిపోదని, వాటిని సాధించాలనే దృఢమైన సంకల్పం ప్రతి భారతీయుడిలో ఉండాలని మోదీ అన్నారు. "మనం చేయగలం.. మనం చేస్తాం" అనే ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే అభివృద్ధి లక్ష్యాలను సాధించవచ్చని పిలుపునిచ్చారు.

మోదీ ప్రస్థానంపై ముస్లిం జమాత్ అధ్యక్షుడి ప్రశంసలు

సంక్షేమ పథకాలతో అందరికీ ప్రయోజనం



ప్రధాని నరేంద్ర మోదీ పరిపాలనా ప్రస్థానం 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అఖిల భారత ముస్లిం జమాత్ అధ్యక్షుడు మౌలానా ముఫ్తీ షహబుద్దీన్ రజ్వీ బరేల్వీ అభినందనలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మతం, వర్గం అనే తేడా లేకుండా అర్హులైన ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. (వివరాలు 3లో..)



లాభమా? నష్టమా?

యూపీఐపై ఛార్జీ.. అసలు లెక్క ఇదే!

సున్నా ఛార్జీ ఇక మర్చిపోవాల్సిందేనా?

వచ్చే గురువారం నుంచి కొత్త విధానం అమల్లోకి

డిజిటల్ చెల్లింపు -ఇకపై ఛార్జిల వడ్డింపు

ఫ్రీ సర్వీస్ లకు ముగింపు - 2వేలు దాటితే టాక్స్ వర్తింపు

వివరాలు 5లో..

ఒక చిన్న ఛార్జీ.. కానీ దేశ ఆర్థిక వ్యవస్థపై పెద్ద ప్రభావం! కోట్లాది భారతీయుల రోజువారీ జీవితంలో భాగమైన యూపీఐపై ఇప్పుడు 0.4 శాతం మర్చంట్ డిస్కౌంట్ రేట్ అమల్లోకి రాబోతోంది. వినియోగదారుడి జేబు నుంచి నేరుగా డబ్బు వెళ్లకపోయినా, ఈ నిర్ణయం చిన్న వ్యాపారుల నుంచి బ్యాంకుల వరకు ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇంతకాలం నగదు లేకుండా, అదనపు రుసుము లేకుండా చెల్లింపులు చేసిన భారత్ ఇప్పుడు కొత్త లెక్కను ఎదుర్కోబోతోంది. యూపీఐని నడపడానికి అయ్యే ఖర్చు ఎంత? దాని వల్ల దేశానికి ఇప్పటివరకు ఎంత ఆదా జరిగింది? ఒక చిన్న దుకాణదారుడి నగదు నిర్వహణ తగ్గింది.. కస్టమర్‌కు ఏటీఎం అవసరం తగ్గింది.. బ్యాంకుల నగదు భారం తగ్గింది.. చిన్న వ్యాపారుల లావాదేవీలకు డిజిటల్ రికార్డు వచ్చింది.. ప్రభుత్వానికి పన్ను వ్యవస్థలో మరింత స్పష్టత వచ్చింది. ఇవన్నీ కలిపి చూస్తే యూపీఐ దేశానికి ఎంత విలువ సృష్టించింది? ఇప్పుడు వసూలు చేసే ప్రతి రూ. 100 వల్ల వ్యవస్థకు ఆదాయం వస్తుంది. కానీ అదే రూ. 100 కోసం ఆర్థిక వ్యవస్థలో రూ. 100 కంటే ఎక్కువ విలువ పోతే? యూపీఐకి నిధులు కావాలి.. కానీ ఆ నిధుల కోసం భారత్ నష్టపోకూడదు. ఈనెల 15 నుంచి అంటే వచ్చే గురువారం నుంచి అసలు లాభం ఎక్కడ? అసలు నష్టం ఎక్కడ? ఈ ఛార్జీ వెనుక దాగిన ఆర్థిక లెక్క ఏమిటి?


మద్యం ఆదాయంతో ఖజానా నింపుకుందెవరు!?

హరీశ్ రావుకు మంత్రి జూపల్లి కౌంటర్



మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన విమర్శలకు మంత్రి జూపల్లికృష్ణారావు ఘాటుగా స్పందించారు.మద్యం విక్రయాల ద్వారా వచ్చిన ఆదాయంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఖజానా నింపుకొందంటూ చేస్తున్న ఆరోపణలను ఆయన తప్పుబట్టారు. మద్యం అమ్మకాల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏం జరిగిందో ప్రజలకు తెలుసని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మాట్లాడే ముందు గత పాలనలో తీసుకున్న నిర్ణయాలను గుర్తు చేసుకోవాలనిహరీశ్‌రావుకు సూచించారు.ప్రభుత్వ ఆదాయ మార్గాలపై విమర్శలు చేయడం సులభమే కానీ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నిర్వహించడం అంత సులభం కాదని జూపల్లి వ్యాఖ్యానించారు. మద్యం విక్రయాల ద్వారా వచ్చే ఆదాయం ప్రభుత్వానికి మాత్రమే కాకుండా రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలకు కూడా ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు, ఆర్థిక భారాన్ని ప్రస్తుత ప్రభుత్వం మోస్తోందని ఆరోపించారు. ప్రజలకు వాస్తవాలు వివరించకుండా రాజకీయ ఆరోపణలు చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. హరీశ్‌రావు విమర్శలకు సమాధానం చెప్పేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అవసరమైతే గత పదేళ్ల పాలనపై పూర్తి లెక్కలు ప్రజల ముందు ఉంచుతామని జూపల్లి స్పష్టం చేశారు. దీంతో మద్యం ఆదాయం అంశం మరోసారి తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.


పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నమోదుపై అవగాహన



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 8 (రాజ్య సంస్కరణ):కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని రోడామేస్త్రీనగర్ డివిజన్ పరిధిలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు నేమూరి నరేష్‌గౌడ్ ఆధ్వర్యంలో గోపతి భానుచందర్ వర్మ నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ నటరాజ్‌గౌడ్ పట్టభద్రుల ఓటరు నమోదుకు సంబంధించిన ప్రక్రియను నాయకులు, కార్యకర్తలకు వివరించారు. అర్హులైన పట్టభద్రులు తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్, మున్సిపల్ సెల్ కో-కన్వీనర్ రావుల శేషగిరి హాజరయ్యారు. కార్యక్రమంలో నారాయణపేట జిల్లా ఇన్‌చార్జి గోపతి భానుచందర్ వర్మ, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి, లీగల్ సెల్ కో-కన్వీనర్ రాము, ఎల్వీ రెడ్డి, రావుల పృథ్వి, పులి రాజు మహేంద్ర, రాజేష్, మణి, మన్నెం నర్సింహ, లక్ష్మణ్‌గౌడ్, సల్లూరి వీరాచారి, గోవర్ధన్‌రెడ్డి, శ్యామ్‌సుందర్‌రెడ్డి, రామకృష్ణ, మాణిక్‌రెడ్డి, గొంటెల శ్రీనివాస్, సిద్ధం సంతోష్, సతీష్ శామల, సర్వాణి అశోక్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ సంక్షోభంపై హరీశ్ ఫైర్


- భట్టి సమాధానాలివ్వకుండా వెళ్లిపోయారంటూ విమర్శలు
- రూ.5,420 కోట్ల భారంపై ప్రశ్నలు



తెలంగాణ విద్యుత్ పరిస్థితిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు తీవ్ర ఆరోపణలు చేశారు. విద్యుత్ వినియోగదారులపై ట్రూ అప్ చార్జీల పేరుతో రూ.5,420 కోట్ల భారం మోపుతున్నారని, దీనిపై బీఆర్ఎస్ ప్రశ్నలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమాధానం చెప్పలేదని విమర్శించారు. ప్రజలపై అదనపు భారాన్ని ఉపసంహరించుకుంటారని భావించినా నిరాశే ఎదురైందన్నారు. రైతులు కరెంట్ కోసం సబ్‌స్టేషన్ల వద్ద ధర్నాలు చేస్తున్నారాష్ట్రంలో విద్యుత్ కోతలు లేవని చెప్పడం సరికాదని అన్నారు.తాము అధికారంలో ఉన్న సమయంలో రైతులు కరెంట్ కోసం రోడ్లపైకి వచ్చే పరిస్థితి లేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తి, బొగ్గు నిల్వలు, థర్మల్ ప్లాంట్ల నిర్వహణ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై ఆయన పలు ప్రశ్నలు సంధించారు. యాదాద్రి, భద్రాద్రి, కేటీపీఎస్‌లో విద్యుత్ ఉత్పత్తి తగ్గిందని ఆరోపించారు.

విద్యుత్ సంక్షోభానికి ప్రభుత్వమే కారణమా?

బొగ్గు కేటాయింపులు, సింగరేణి టెండర్లు, విద్యుత్ కొనుగోళ్లు, థర్మల్ ప్లాంట్ల నిర్వహణపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. రాష్ట్ర అవసరాలను పక్కన పెట్టి విద్యుత్ ప్రాజెక్టులకు సంబంధించిన నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. రైతులకు సాగునీరు అందించడంలో, విద్యుత్ సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. లోవోల్టేజ్ కారణంగా ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లు దెబ్బతింటున్నాయని, కరెంట్ కోసం రైతులు పొలాల వద్ద ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేసి సబ్‌స్టేషన్లు, లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్లలో కొత్తగా ఎన్ని సబ్‌స్టేషన్లు నిర్మించిందో చెప్పాలని ప్రశ్నించారు. ఇదే సమయంలో విద్యుత్ కోతలు, సాగునీటి సమస్యలకు ఎల్‌నినో ప్రభావాన్ని కారణంగా చూపుతూ, మద్యం ఉత్పత్తి, అమ్మకాల విషయంలో మాత్రం అదే ప్రభావం ఎందుకు కనిపించదని మంత్రి జూపల్లికృష్ణారావు వ్యాఖ్యలను ఉద్దేశించి హరీశ్‌రావు విమర్శించారు. ప్రజలు, రైతుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని, రూ.5,420 కోట్ల ట్రూ అప్ చార్జీల భారాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.



ఫ్యూచర్‌సిటీ పోలీసింగ్

కొత్త జోన్లు.. కొత్త పోలీస్‌స్టేషన్లు

ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం భారీ పునర్‌వ్యవస్థీకరణ చేపట్టింది. హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనరేట్ల పునర్‌వ్యవస్థీకరణతర్వాత ఫ్యూచర్‌సిటీ పరిధిలో కొత్త శాంతిభద్రతల విభాగాలు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది.మొయినాబాద్, ఆమనగల్, కొత్తూరు పేర్లతో మూడు కొత్త శాంతిభద్రతల డివిజన్లు ఏర్పాటు చేశారు. అజీజ్‌నగర్‌లో కొత్త పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్‌ను మల్కాజిగిరి కమిషనరేట్ నుంచి ఫ్యూచర్‌సిటీ పరిధిలోని మహేశ్వరం జోన్‌లోకి మార్చారు.

ట్రాఫిక్ వ్యవస్థలోనూ మార్పులు

ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్‌లోని ట్రాఫిక్ వ్యవస్థను కూడా ప్రభుత్వం పునర్‌వ్యవస్థీకరించింది.ఇప్పటికే ఉన్న ట్రాఫిక్ జోన్‌ను ట్రాఫిక్ 1, ట్రాఫిక్ 2గా రెండు జోన్లుగా విభజించింది. మహేశ్వరం, షాద్‌నగర్, చేవెళ్ల పేర్లతో మూడు ట్రాఫిక్ డివిజన్లు ఏర్పాటు చేశారు. మొయినాబాద్, కొత్తూరు, ఆమనగల్ పేర్లతో మూడు కొత్త ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్లను ఏర్పాటు చేశారు. షాబాద్, మొయినాబాద్, అజీజ్‌నగర్ పోలీస్‌స్టేషన్లను మొయినాబాద్ ట్రాఫిక్ డివిజన్ పరిధిలోకి తీసుకొచ్చారు. ఒక్కో జోన్‌కు ఒకటి చొప్పున మహేశ్వరం, చేవెళ్ల, షాద్‌నగర్ మహిళా పోలీస్‌స్టేషన్లను కూడా ఏర్పాటు చేశారు.

పోలీస్‌స్టేషన్ల పేర్లలో మార్పులు

కమిషనరేట్ పరిధిలోని పలు పోలీస్‌స్టేషన్ల పేర్లను కూడా ప్రభుత్వం మార్చింది. శంషాబాద్ పోలీస్‌స్టేషన్ పేరును పెదషాపూర్‌గా మార్చారు. గతంలో శంషాబాద్, ఆర్జీఐఏ పేర్లతో ఉన్న రెండు స్టేషన్లలో ఆర్జీఐఏ పోలీస్‌స్టేషన్‌కు శంషాబాద్ పేరు పెట్టారు. గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్‌స్టేషన్‌ను మీర్‌ఖాన్‌పేట్ పోలీస్‌స్టేషన్‌గా మార్చారు. పెదషాపూర్ స్టేషన్‌ను షాద్‌నగర్ జోన్‌లోని కొత్తూరు డివిజన్ పరిధిలోకి తీసుకొచ్చారు. ఈ మార్పులతో ఫ్యూచర్‌సిటీ ప్రాంతంలో శాంతిభద్రతలు,ట్రాఫిక్ నిర్వహణ మరింత విభజిత వ్యవస్థలో కొనసాగనున్నాయి.

అమెరికాలోనూ 'సర్' తరహా ఓటర్ తనిఖీలు?

- ట్రంప్ విధానం.. భారత్‌తో పోలికపై చర్చ
- పౌరసత్వ తనిఖీలకు ట్రంప్ మద్దతు



అమెరికాలో ఓటర్ల జాబితాల్లో పౌరసత్వాన్ని తనిఖీ చేసే ప్రక్రియకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందుకు సాగుతున్నారు. దీనిని భారత్‌లోని స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌తో పోల్చుతున్నారు. అమెరికా సుప్రీంకోర్టు సెప్టెంబర్ 25న రాష్ట్రాలకు సేవ్ అనే ఫెడరల్ డేటాబేస్‌ను ఉపయోగించి ఓటర్ల పౌరసత్వాన్ని పరిశీలించే అవకాశం కల్పించింది. ట్రంప్ భారత్‌ను ప్రస్తావిస్తూ, అక్కడ ఓటర్ ఐడీని బయోమెట్రిక్ డేటాతో అనుసంధానించే విధానం ఉందని పేర్కొన్నారు. అయితే ఆధార్‌ఓటర్ ఐడీ అనుసంధానం భారత్‌లో తప్పనిసరి కాదు. అమెరికాలో ఎన్నికలను ప్రతి రాష్ట్రం స్వయంగా నిర్వహిస్తుంది. భారత్‌లో మాత్రం ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా సర్ చేపట్టింది.

సర్‌లో పౌరసత్వ అంశం

భారత్‌లో సర్ సందర్భంగా సుమారు 13 కోట్ల పేర్లు డ్రాఫ్ట్ జాబితాల నుంచి తొలగించారు. ఇందులో మరణించినవారు, వేరే ప్రాంతాలకు మారినవారు, డూప్లికేట్ నమోదులు ఉన్నారు. కొన్ని పేర్లు తప్పులు, పత్రాల్లో వ్యత్యాసాల కారణంగా కూడా తొలగించారు. అయితే ఎంతమంది పౌరులు కాదని గుర్తించారనే వివరాలను ఎన్నికల సంఘం వెల్లడించలేదు. ఓటర్ జాబితా నుంచి పేరు తొలగించడం అంటే వ్యక్తి పౌరసత్వం లేదని తేల్చినట్లు కాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయినప్పటికీ పౌరసత్వాన్ని నిరూపించాల్సిన భారం సామాన్యులపై పడుతుందన్న ఆందోళనలు వ్యక్తమయ్యాయి.

పద్ధతులు వేరు.. లక్ష్యం ఒకటేనా?

అమెరికా సేవ్ వ్యవస్థ ఫెడరల్ డేటాబేస్‌లతో ఓటర్ల వివరాలను సరిపోలుస్తుంది. రాష్ట్రాలకు దాన్ని ఉపయోగించడం తప్పనిసరి కాదు. భారత్‌లో SIR మాత్రం ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో తప్పనిసరి ప్రక్రియగా సాగింది. రెండు దేశాల్లోనూ ఓటర్ల జాబితాల్లో అర్హత లేని వ్యక్తులను గుర్తించాలన్న ఉద్దేశం కనిపిస్తున్నా, అమలు విధానం పూర్తిగా భిన్నంగా ఉంది. అమెరికాలో కూడా సేవ్ వ్యవస్థ తప్పుగా పౌరులను విదేశీయులుగా గుర్తించిన ఘటనలు నమోదయ్యాయి. టెక్సాస్‌లో వేలాది పేర్లు అనుమానాస్పదంగా గుర్తించినా, తర్వాత వారిలో పలువురు పౌరులేనని తేలింది.

తొలగింపులపై తీవ్ర రాజకీయ పోరు

సర్‌పై భారత్‌లో ప్రతిపక్షాలు తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా రాహుల్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ సర్‌ను ప్రజల ఓటు హక్కుకు ముప్పుగా అభివర్ణిస్తోంది. మరోవైపు బీజేపీ మాత్రం అక్రమ వలసదారులను ఓటర్ జాబితాల నుంచి తొలగించడమే లక్ష్యమని చెబుతోంది. పశ్చిమబెంగాల్‌లో తొలగించిన పేర్లపై వచ్చిన అప్పీళ్లలో 93 శాతానికి పైగా కేసుల్లో ఓటర్ల పేర్లను తిరిగి చేర్చినట్లు ఎన్నికల సంఘం గణాంకాలు సూచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారత్‌లో సర్‌పై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు విచారణలో ఉండగా, ఎన్నికల సంఘం తప్పిపోయిన ఓటర్లను తిరిగి నమోదు చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టింది

అమెరికాలోనూ 'సర్' తరహా ఓటర్ తనిఖీలు?
ట్రంప్ విధానం.. భారత్‌తో పోలికపై చర్చ
పౌరసత్వ తనిఖీలకు ట్రంప్ మద్దతు
అమెరికాలో ఓటర్ల జాబితాల్లో పౌరసత్వాన్ని తనిఖీ చేసే ప్రక్రియకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందుకు సాగుతున్నారు. దీనిని భారత్‌లోని స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌తో పోల్చుతున్నారు. అమెరికా సుప్రీంకోర్టు సెప్టెంబర్ 25న రాష్ట్రాలకు సేవ్ అనే ఫెడరల్ డేటాబేస్‌ను ఉపయోగించి ఓటర్ల పౌరసత్వాన్ని పరిశీలించే అవకాశం కల్పించింది. ట్రంప్ భారత్‌ను ప్రస్తావిస్తూ, అక్కడ ఓటర్ ఐడీని బయోమెట్రిక్ డేటాతో అనుసంధానించే విధానం ఉందని పేర్కొన్నారు. అయితే ఆధార్‌ఓటర్ ఐడీ అనుసంధానం భారత్‌లో తప్పనిసరి కాదు. అమెరికాలో ఎన్నికలను ప్రతి రాష్ట్రం స్వయంగా నిర్వహిస్తుంది. భారత్‌లో మాత్రం ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా సర్ చేపట్టింది.
సర్‌లో పౌరసత్వ అంశం
భారత్‌లో సర్ సందర్భంగా సుమారు 13 కోట్ల పేర్లు డ్రాఫ్ట్ జాబితాల నుంచి తొలగించారు. ఇందులో మరణించినవారు, వేరే ప్రాంతాలకు మారినవారు, డూప్లికేట్ నమోదులు ఉన్నారు. కొన్ని పేర్లు తప్పులు, పత్రాల్లో వ్యత్యాసాల కారణంగా కూడా తొలగించారు. అయితే ఎంతమంది పౌరులు కాదని గుర్తించారనే వివరాలను ఎన్నికల సంఘం వెల్లడించలేదు. ఓటర్ జాబితా నుంచి పేరు తొలగించడం అంటే వ్యక్తి పౌరసత్వం లేదని తేల్చినట్లు కాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయినప్పటికీ పౌరసత్వాన్ని నిరూపించాల్సిన భారం సామాన్యులపై పడుతుందన్న ఆందోళనలు వ్యక్తమయ్యాయి.
పద్ధతులు వేరు.. లక్ష్యం ఒకటేనా?
అమెరికా సేవ్ వ్యవస్థ ఫెడరల్ డేటాబేస్‌లతో ఓటర్ల వివరాలను సరిపోలుస్తుంది. రాష్ట్రాలకు దాన్ని ఉపయోగించడం తప్పనిసరి కాదు. భారత్‌లో SIR మాత్రం ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో తప్పనిసరి ప్రక్రియగా సాగింది. రెండు దేశాల్లోనూ ఓటర్ల జాబితాల్లో అర్హత లేని వ్యక్తులను గుర్తించాలన్న ఉద్దేశం కనిపిస్తున్నా, అమలు విధానం పూర్తిగా భిన్నంగా ఉంది. అమెరికాలో కూడా సేవ్ వ్యవస్థ తప్పుగా పౌరులను విదేశీయులుగా గుర్తించిన ఘటనలు నమోదయ్యాయి. టెక్సాస్‌లో వేలాది పేర్లు అనుమానాస్పదంగా గుర్తించినా, తర్వాత వారిలో పలువురు పౌరులేనని తేలింది.
తొలగింపులపై తీవ్ర రాజకీయ పోరు
సర్‌పై భారత్‌లో ప్రతిపక్షాలు తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా రాహుల్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ సర్‌ను ప్రజల ఓటు హక్కుకు ముప్పుగా అభివర్ణిస్తోంది. మరోవైపు బీజేపీ మాత్రం అక్రమ వలసదారులను ఓటర్ జాబితాల నుంచి తొలగించడమే లక్ష్యమని చెబుతోంది. పశ్చిమబెంగాల్‌లో తొలగించిన పేర్లపై వచ్చిన అప్పీళ్లలో 93 శాతానికి పైగా కేసుల్లో ఓటర్ల పేర్లను తిరిగి చేర్చినట్లు ఎన్నికల సంఘం గణాంకాలు సూచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారత్‌లో సర్‌పై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు విచారణలో ఉండగా, ఎన్నికల సంఘం తప్పిపోయిన ఓటర్లను తిరిగి నమోదు చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టింది

యువత నైపుణ్యమే తెలంగాణ బలం

హైదరాబాద్ వైపు ప్రపంచ సంస్థల చూపు



తెలంగాణకు యువతలోని నైపుణ్యం, ప్రతిభ, ప్రపంచస్థాయి పోటీతత్వమే ప్రధాన బలం అని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. హైదరాబాద్ ఇప్పుడు సాంకేతికత, ఆవిష్కరణలు, ఆర్థిక సేవలు, గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లకు ప్రముఖ గమ్యస్థానంగా ఎదుగుతోందని తెలిపారు. జూబ్లీహిల్స్‌లో జరిగిన డీఈ షా ఇండియా 30వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి.. హైదరాబాద్‌పై సంస్థకు ఉన్న దీర్ఘకాలిక విశ్వాసాన్నిప్రశంసించారు. 1996లో 20మందితో ప్రారంభమైన డీఈ షా ఇండియా ప్రస్థానం ప్రస్తుతం 2,000 మందికి పైగా ఉద్యోగులతో విస్తరించింది అని వెల్లడించారు.

మూడు దశాబ్దాలుగా డీఈ షా ప్రస్థానం

హైదరాబాద్ ఎదుగుదలతో డీఈ షా అభివృద్ధి ప్రయాణం ముడిపడి ఉందని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. సాంకేతికత, ఆర్థిక పరిశోధన, ఫైనాన్షియల్ ఆపరేషన్స్,కార్పొరేట్ విభాగాల్లోసంస్థ బృందాలు ప్రపంచవ్యాప్తంగా సేవలందిస్తున్నాయని తెలిపారు. నియోపొలిస్‌లో డీఈ షా ఏర్పాటు చేస్తున్న కొత్త కార్యాలయం హైదరాబాద్‌పై సంస్థకు ఉన్న నమ్మకానికి బలమైన సంకేతమని మంత్రి అన్నారు. ఈ విస్తరణతో నగరంలో సంస్థ కార్యకలాపాలు మరింత పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.ప్రపంచస్థాయి సంస్థలు తెలంగాణను కేవలం కార్యకలాపాల కేంద్రంగా కాకుండా కొత్త ఆవిష్కరణలకు వేదికగా ఎంచుకోవాలని ప్రభుత్వం కోరుకుంటోందన్నారు.

పెట్టుబడులకు పూర్తి సహకారం

ప్రపంచ సంస్థల విస్తరణకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని శ్రీధర్‌బాబు హామీ ఇచ్చారు. మౌలిక వసతులు, నైపుణ్యాభివృద్ధి, వ్యాపార నిర్వహణలో సౌలభ్యం, ఆవిష్కరణలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు.రాష్ట్రంలో అత్యున్నత నైపుణ్యంతో కూడిన ఉద్యోగాల కల్పనకు అనుకూల వాతావరణం సృష్టిస్తున్నామని తెలిపారు. డీఈ షా నాయకత్వానికి ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు.ప్రపంచ సాంకేతిక, ఆర్థిక సేవల సంస్థలకు తెలంగాణను మరింత ఆకర్షణీయ గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వెల్లడించారు.

ఏంటి కథ..!

- జ్ఞానేశ్ కుమార్ ఛత్తీస్‌గఢ్ పర్యటనకు బ్రేక్
- సీఈసీ షెడ్యూల్‌కు సడన్ స్టాప్



ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఛత్తీస్‌గఢ్ పర్యటన వాయిదా పడింది. అక్టోబర్ 7, 8 తేదీల్లో ఆయనతో పాటు భారత ఎన్నికల సంఘానికి చెందిన పలువురు ఉన్నతాధికారులు రాష్ట్రంలో పర్యటించాల్సి ఉంది. అయితే 'అనివార్య కారణాల'తో పర్యటనను వాయిదా వేసినట్లు ఛత్తీస్‌గఢ్ ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం మంగళవారం జారీ చేసిన ఉత్తర్వుల్లో తెలిపింది. కొత్త తేదీలను ఎన్నికల సంఘం నుంచి సమాచారం అందిన తర్వాత ప్రత్యేకంగా ప్రకటిస్తామని అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం ఓటర్ల జాబితాలపై చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) విషయంలో జ్ఞానేశ్ కుమార్ విమర్శలు ఎదుర్కొంటున్నసమయంలో ఈ పర్యటన వాయిదా ప్రాధాన్యం సంతరించుకుంది.

రాష్ట్ర అతిథిగా ఏర్పాట్లు

జ్ఞానేశ్ కుమార్ పర్యటన సందర్భంగా ఆయనను ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర అతిథిగా ప్రకటించారు.పర్యటనకు అవసరమైన ప్రోటోకాల్ ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఇప్పటికే ఆదేశాలు వెళ్లాయి. అయితే చివరి దశలో పర్యటన వాయిదా పడటంతో అధికారులు చేపట్టిన ఏర్పాట్లు నిలిచిపోయాయి. కొత్త షెడ్యూల్ ఎప్పుడు ఖరారవుతుందనే విషయంపై ప్రస్తుతం స్పష్టత లేదు.ఎన్నికల సంఘం నుంచి అధికారిక సమాచారం వచ్చిన తర్వాతే తదుపరి చర్యలు తీసుకోనున్నారు.

ఆలయాలు, పర్యాటక ప్రాంతాల సందర్శన

పర్యటనలో భాగంగా జ్ఞానేశ్ కుమార్ దంతేశ్వరి అమ్మవారి ఆలయం, భోరామ్‌దేవ్ ఆలయం సందర్శించాల్సి ఉంది. దంతేవాడ జిల్లాలోని దంతేశ్వరి ఆలయం, కబీర్‌ధామ్ జిల్లాలోని భోరామ్‌దేవ్ ప్రాంతంతో పాటు బస్తర్ జిల్లాలోని ప్రముఖ చిత్రకూట్ జలపాతం సందర్శించేలా షెడ్యూల్ రూపొందించినట్లు సమాచారం. అయితే అనివార్య కారణాలతో మొత్తం పర్యటన వాయిదా పడింది. కొత్త తేదీలు ఖరారయ్యే వరకు ఈ సందర్శనలపై కూడా స్పష్టత ఉండదు.ప్రస్తుతం జ్ఞానేశ్ కుమార్‌పై కొనసాగుతున్న రాజకీయ విమర్శల నేపథ్యంలో ఛత్తీస్‌గఢ్ పర్యటన వాయిదా మరింత చర్చకు దారితీసింది.

స్టార్‌లింక్ ఎంట్రీకి బ్రేకులు?

- భారత్‌లోకి రాకుండా కుట్రలు
- మస్క్ సంచలన ఆరోపణలు..!



భారత్‌లో స్టార్‌లింక్ సేవల ప్రారంభానికి కొందరు 'ఒలిగార్క్‌లు' అడ్డుపడుతున్నారని స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ సంచలన ఆరోపణలు చేశారు.భారత్‌లో ఉపగ్రహ బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందించేందుకు స్పేస్‌ఎక్స్ చాలా కాలంగా అనుమతుల కోసం ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో మస్క్ చేసిన వ్యాఖ్యలు దేశ టెలికాం రంగంలో కొత్త చర్చకు తెరతీశాయి. స్టార్‌లింక్ సేవలను భారత్‌లో ప్రారంభించాలంటూ ఓ వినియోగదారు ఎక్స్‌లో చేసిన విజ్ఞప్తికి స్పందించిన మస్క్.. కొంతమంది గుత్తాధిపత్య ప్రయోజనాలు కాపాడుకునేందుకు తమ సంస్థను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఇది భారత ప్రజలకు అన్యాయం చేస్తున్నట్టేనని వ్యాఖ్యానించారు.

అనుమతులు వచ్చినా భద్రతా చిక్కులు

స్టార్‌లింక్‌కు టెలికాం శాఖ నుంచి గ్లోబల్ మొబైల్ పర్సనల్ కమ్యూనికేషన్స్ బై శాటిలైట్ అనుమతి ఇప్పటికే లభించింది. అయితే సేవలు ప్రారంభించేందుకు అవసరమైన భద్రతా అనుమతులు ఇంకా పూర్తికాలేదు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం విదేశాల్లో కొనుగోలు చేసిన స్టార్‌లింక్ రిసీవర్లను భారత్‌లో పనిచేయకుండా చేయాలి. భారత్‌లో విక్రయించిన టెర్మినల్స్‌ను విదేశాల్లోనూ నిలిపివేయాల్సిన నిబంధనలు ఉన్నాయి. టెలికాం రంగానికి వర్తించే నిఘా, భద్రతా నిబంధనలు కూడా స్టార్‌లింక్‌కు వర్తించనున్నాయి. ఈ ప్రక్రియ పూర్తికాకపోవడంతో సేవల ప్రారంభం ఆలస్యమవుతోంది.

స్పెక్ట్రమ్‌పై కంపెనీల మధ్య పోటీ

మరోవైపు ఉపగ్రహ స్పెక్ట్రమ్ కేటాయింపు విధానం కూడా కీలక అంశంగా మారింది. వేలం లేకుండా నిర్ణీత రుసుముతో స్పెక్ట్రమ్ కేటాయించాలన్న విధానాన్ని కొన్ని టెలికాం సంస్థలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. రిలయన్స్ జియో ఈ విధానంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టు తీర్పును ప్రస్తావించింది.ఇదే సమయంలో స్పేస్‌ఎక్స్ అధికారి లారెన్ డ్రేయర్ 2027 నాటికి భారత్‌లో స్టార్‌లింక్ సేవలు అందుబాటులోకి రావాలని ఆశిస్తున్నామని తెలిపారు. డిజిటల్ అంతరాన్ని తగ్గించకుండా భవిష్యత్ భారత్‌ను నిర్మించడం సాధ్యం కాదని ఆమె పేర్కొన్నారు. దీంతో అనుమతులు, భద్రతా నిబంధనలు,స్పెక్ట్రమ్ విధానంపై నిర్ణయాలే స్టార్‌లింక్ భారత్ ప్రవేశానికి కీలకంగా మారాయి.



పాతికేళ్లలో మోదీ
ఏం చేశారు?

సుదీర్ఘ పాలనకు కొలమానం ఏమిటి?

2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రారంభమైన నరేంద్ర మోదీ రాజకీయ ప్రస్థానం.. 2014లో దేశ ప్రధానిగా మారిన తర్వాత మరో స్థాయికి చేరింది. 2026 అక్టోబర్ 7తో ప్రభుత్వాధినేతగా ఆయనకు 25 ఏళ్లు పూర్తయ్యాయి. గుజరాత్ నుంచి ఢిల్లీ వరకు సాగిన ఈ సుదీర్ఘ ప్రయాణంలో అభివృద్ధి, సంక్షేమం, సంస్కరణలు, జాతీయ భద్రత, మౌలిక వసతులు, డిజిటల్ పాలన వంటి అంశాలు మోదీ పాలనలో ప్రధాన గుర్తులుగా నిలిచాయి. అయితే అసలు ప్రశ్న ఒక్కటే.. మోదీ అధికారంలో ఉన్న కాలంలో తీసుకొచ్చిన మార్పులు ఆయన తర్వాత కూడా దేశాన్ని ప్రభావితం చేసేంత శాశ్వతమైనవిగా మారాయా?

సంక్షేమాన్ని ప్రజల ఇంటి గడపకు చేర్చే ప్రయత్నం

జన్‌ధన్ ఖాతాల ద్వారా బ్యాంకింగ్‌కు దూరంగా ఉన్న ప్రజలను ఆర్థిక వ్యవస్థలోకి తీసుకురావడం, ఉజ్వల ద్వారా వంటగ్యాస్ కనెక్షన్లు అందించడం, స్వచ్ఛ భారత్ ద్వారా పారిశుధ్యాన్ని జాతీయ ఉద్యమంగా మార్చడం, పేదలకు ఇళ్లు, విద్యుత్, తాగునీరు అందించే కార్యక్రమాలు మోదీ ప్రభుత్వ పాలనా నమూనాలో కీలకంగా నిలిచాయి. ఆధార్, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్, యూపీఐ వంటి డిజిటల్ వ్యవస్థలు సంక్షేమ పథకాల అమలును వేగవంతం చేశాయి. ముఖ్యంగా డిజిటల్ చెల్లింపుల విస్తరణ భారత ఆర్థిక వ్యవస్థలో గణనీయమైన మార్పుగా కనిపించింది.

ఆర్థిక వ్యవస్థలో పెద్ద సంస్కరణల ముద్ర

జీఎస్టీ, దివాలా చట్టం, బ్యాంకింగ్ వ్యవస్థలో మార్పులు, డిజిటల్ ఇండియా వంటి చర్యలు దేశ ఆర్థిక వ్యవస్థపై దీర్ఘకాల ప్రభావం చూపే ప్రయత్నాలుగా నిలిచాయి. మరోవైపు నోట్ల రద్దు నిర్ణయం తీవ్ర చర్చకు దారితీసింది. ఎన్నికల బాండ్లు, వ్యవసాయ చట్టాలు వంటి నిర్ణయాలు కూడా రాజకీయంగా పెద్ద వివాదాలకు కారణమయ్యాయి. వ్యవసాయ చట్టాలను చివరకు వెనక్కి తీసుకోవాల్సి వచ్చింది. అంటే మోదీ పాలనలో నిర్ణయాలు వేగంగా తీసుకున్న సందర్భాలు ఉన్నట్టే.. వాటిపై సామాజిక, రాజకీయ ప్రతిఘటన కూడా అదే స్థాయిలో కనిపించింది.

రాజకీయంగా కీలక మలుపులు

రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టికల్ 370 రద్దు, జమ్మూకశ్మీర్ పునర్వ్యవస్థీకరణ, అయోధ్య రామమందిర నిర్మాణం వంటి అంశాలు మోదీ రాజకీయ వారసత్వంలో కీలక ముద్ర వేశాయి. జాతీయ భద్రత విషయంలో సర్జికల్ స్ట్రైక్స్, బాలాకోట్ వైమానిక దాడి వంటి నిర్ణయాలు కూడా ఆయన పాలనకు ప్రత్యేక రాజకీయ గుర్తింపును తీసుకొచ్చాయి. అయితే పౌరసత్వ సవరణ చట్టం, కేంద్రరాష్ట్ర సంబంధాలు, ప్రజాస్వామ్య సంస్థల స్వతంత్రత వంటి అంశాలపై విమర్శలు కొనసాగాయి.

ప్రపంచ వేదికపై భారత్‌కు పెరిగిన ప్రాధాన్యం

మోదీ పాలనలో భారత్ తనను ప్రపంచ రాజకీయాల్లో మరింత చురుకైన శక్తిగా ప్రదర్శించేందుకు ప్రయత్నించింది. అమెరికా నుంచి గల్ఫ్ దేశాల వరకు, రష్యా నుంచి యూరప్ వరకు సంబంధాలను సమతుల్యం చేస్తూ భారత్ ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్లే దౌత్య విధానం కనిపించింది. జీ20 అధ్యక్షత, గ్లోబల్ సౌత్ అంశాలను ముందుకు తేవడం, భారత తయారీ రంగాన్ని పెంచేందుకు 'మేక్ ఇన్ ఇండియా'కు ప్రాధాన్యం ఇవ్వడం ఈ ప్రయాణంలో భాగంగా నిలిచాయి.

అసలు పరీక్ష మాత్రం భవిష్యత్తులోనే

మోదీ 25 ఏళ్ల పాలనా ప్రయాణాన్ని కేవలం పథకాలు, ఎన్నికల విజయాలతో కొలవడం సరిపోదు. ఆయన తర్వాత కూడా కొనసాగగల సంస్థాగత మార్పులు, ఆర్థిక సంస్కరణలు, మౌలిక వసతులు, డిజిటల్ వ్యవస్థలు, సంక్షేమ నమూనాలు ఎంత బలంగా నిలుస్తాయన్నదే అసలు పరీక్ష. మోదీ వ్యక్తిగత నాయకత్వాన్ని దాటి ఒక స్థిరమైన పాలనా తత్వాన్ని దేశానికి అందించారా అన్న ప్రశ్నకు సమాధానం రాబోయే సంవత్సరాల్లోనే స్పష్టమవుతుంది. అందుకే పాతికేళ్ల మోదీ ప్రస్థానం ఒక ముగింపు కాదు.. ఆయన ముద్ర భారత రాజకీయాలు, పరిపాలన, ఆర్థిక వ్యవస్థపై ఎంతకాలం కొనసాగుతుందన్న దానికి ఇది ఆరంభమైన మరో అధ్యాయం.

25 ఏళ్ల పాలనే సాక్ష్యం

- **అభివృద్ధి చేసి చూపించాం**
- **లక్ష్యాలు చేరుకునే ధైర్యం**
- **ప్రధాని మోదీ సందేశం**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజకీయ ప్రస్థానంలో కీలక మైలురాయిని చేరుకున్నారు. ప్రజాప్రతినిధిగా, ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా ఆయన 25 ఏళ్ల ప్రజా జీవితాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ అభివృద్ధిపై తన దృష్టిని మరోసారి స్పష్టం చేశారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలంటే కేవలం లక్ష్యాలు నిర్దేశించుకోవడం సరిపోదని, వాటిని సాధించాలనే దృఢమైన సంకల్పం ప్రతి భారతీయుడిలో ఉండాలని మోదీ అన్నారు. "మనం చేయగలం.. మనం చేస్తాం" అనే ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే అభివృద్ధి లక్ష్యాలను సాధించవచ్చని పిలుపునిచ్చారు.

25 ఏళ్ల అనుభవం.. కొత్త లక్ష్యం

2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన మోదీ, ఆ తర్వాత 2014లో ప్రధానమంత్రి పదవిని చేపట్టారు. అప్పటి నుంచి కేంద్రంలో వరుసగా ప్రభుత్వాలను నడుపుతున్నారు. ఈ 25 ఏళ్ల ప్రజా జీవితాన్ని ఆయన ఒక బాధ్యతగా పేర్కొంటూ, దేశ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు నిరంతరం పనిచేయాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యం ఒక్క ప్రభుత్వానికి మాత్రమే పరిమితం కాదని, ప్రజలు, యువత, పరిశ్రమలు, రైతులు, ఉద్యోగులు అందరూ భాగస్వాములు కావాలని సూచించారు. దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, మౌలిక వసతులను విస్తరించడం, సాంకేతికతను ప్రజలకు చేరువ చేయడం వంటి అంశాల్లో వేగం పెంచాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

2047 లక్ష్యం.. సంకల్పమే బలం

స్వాతంత్ర్య శతాబ్ది నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా నిలపాలన్న లక్ష్యాన్ని మోదీ మరోసారి ముందుకు తెచ్చారు. ఈ లక్ష్యం సాధించేందుకు నిరాశ, అనుమానాలకు చోటు లేకుండా సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. "చేస్తాం" అనే భావన దేశ నిర్మాణానికి అవసరమైన శక్తిగా మారాలని ఆయన ఆకాంక్షించారు. గత 25 ఏళ్లలో ఎదురైన సవాళ్లు, సాధించిన విజయాలు భవిష్యత్ ప్రయాణానికి అనుభవంగా ఉపయోగపడాలని అన్నారు. 2047 భారత్ కోసం ప్రతి రంగంలోనూ సమిష్టి కృషి అవసరమని స్పష్టం చేశారు. ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి లక్ష్యాలు సాకారం అవుతాయని మోదీ పేర్కొన్నారు.

మోదీ ప్రస్థానంపై ముస్లిం
జమాత్ అధ్యక్షుడి ప్రశంసలు

- **సంక్షేమ పథకాలతో అందరికీ ప్రయోజనం**

ప్రధాని నరేంద్ర మోదీ పరిపాలనా ప్రస్థానం 25 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా అఖిల భారత ముస్లిం జమాత్ అధ్యక్షుడు మౌలానా ముఫ్తీ షహబుద్దీన్ రజ్వీ బరేల్వీ అభినందనలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మతం, వర్గం అనే తేడా లేకుండా అర్హులైన ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఆయుష్మాన్ భారత్, పీఎం ఆవాస్ యోజన, ఉజ్వల యోజన వంటి పథకాల ద్వారా ముస్లింలు కూడా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ముస్లింలకు అందడం లేదన్న ఆరోపణలు నిరాధారమని ఆయన అన్నారు.

దేశ సేవలో నిరంతర అంకితభావం

పేద ముస్లింలకు ఇళ్ల నిర్మాణంతో పాటు అర్హులైన రైతులకు సంక్షేమ పథకాల ద్వారా సాయం అందుతోందని రజ్వీ పేర్కొన్నారు. పౌరుల భద్రత, ఆర్థిక ఇబ్బందుల పరిష్కారం ప్రభుత్వ బాధ్యతగా ఆయన అభివర్ణించారు. ఇదే సమయంలో జునా అఖాడాకు చెందిన ఆచార్య మహామండలేశ్వర్ స్వామి అవధేశానంద గిరి కూడా మోదీపై ప్రశంసలు కురిపించారు. దేశ సేవలో ప్రధాని చూపుతున్న అంకితభావం 25 ఏళ్ల పరిపాలనా ప్రస్థానంలో స్పష్టంగా కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు.





సీఈసీపై రాహుల్ సమరం, అరెస్ట్

ఓటర్ల జాబితా వివాదం ముదిరిన వేళ రగడ

ఢిల్లీలో ప్రతిపక్ష పోరు బాట నిరసనకు రాహుల్ నాయకత్వం

ఢిల్లీలో ఎన్నికల సంఘం తీరుపై కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేపట్టిన ఆందోళన మరింత ఉత్కంఠకు దారితీసింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి ఎంపీలు చేపట్టిన నిరసనలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా పాల్గొన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో అక్రమాలు జరిగాయని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని రాహుల్ స్పష్టం చేశారు.

రాహుల్, ప్రియాంకను అడ్డుకున్న పోలీసులు

ఎన్నికల సంఘం కార్యాలయం వైపు వెళ్లేందుకు ప్రయత్నించిన ప్రతిపక్ష నేతలను ఢిల్లీ పోలీసులు అడ్డుకున్నారు. బారికేడ్లు ఏర్పాటు చేయడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. నిన్న నిరసనలో రాహుల్, ప్రియాంక బారికేడ్లు దాటి ఆకాశవాణి భవన్‌లోకి వెళ్లి గంటల తరబడి నిరసన కొనసాగించారు. బుధవారం కూడా జంతర్‌మంతర్ వైపు వెళ్లే ప్రయత్నంలో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. రాహుల్ గాంధీని బారఖంబా రోడ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం ఆయనను పోలీసులు విడుదల చేశారు. ప్రియాంక గాంధీని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ పరిణామాలతో ఢిల్లీలో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది.

జ్ఞానేశ్ రాజీనామా వరకు పోరాటం

జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసే వరకు తమ నిరసన ఆగదని రాహుల్ గాంధీ ప్రకటించడం ఈ వివాదాన్ని మరింత రాజకీయంగా కీలకంగా మార్చింది. ఎన్నికల సంఘం మాత్రం ప్రతిపక్ష ఎంపీలు సమావేశం కోసం అనుసరించిన విధానం నిబంధనలకు విరుద్ధమని వివరణ ఇచ్చింది. ఎంపీలకు మెమోరాండం స్వీకరించేందుకు సీనియర్ అధికారిని పంపేందుకు సిద్ధమైనప్పటికీ వారు అంగీకరించలేదని ఈసీ తెలిపింది. మరోవైపు ఇండియా కూటమి నేతలు మాత్రం ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో అనుమానాలు తొలగే వరకు పోరాటం కొనసాగిస్తామని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ అరెస్టు, విడుదల ఘటన కేవలం ఢిల్లీ నిరసనకే పరిమితం కాకుండా రాబోయే రాజకీయ పోరాటానికి సంకేతంగా మారింది.

జ్ఞానేశ్ రాజీనామా వరకు పోరాటం

- **ఓటు హక్కు పరిరక్షణే లక్ష్యం**
- **పోరాటం ఆపం వెనక్కి తగ్గం**
- **మోదీ అమిత్ షా ఆపలేరన్న రాహుల్**

ఎన్నికల సంఘం తీరుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసే వరకు తమ నిరసనలు ఆగవని స్పష్టం చేశారు. ఇది కేవలం రాజకీయ పోరాటం కాదని, దేశంలో అత్యంత పవిత్రమైనదిగా భావించే ఓటు హక్కును కాపాడేందుకు జరుగుతున్న పోరాటమని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఓటర్ల జాబితా, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతపై తమకు ఉన్న అనుమానాలకు సమాధానాలు వచ్చే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఆయన తేల్చిచెప్పారు.

మోదీ, షా ఆపలేరు

ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఎంతటి రాజకీయ శక్తిని ప్రయోగించినా తమ పోరాటాన్ని అడ్డుకోలేరని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజల ఓటు అత్యంత కీలకమైనదని, ఆ ఓటు విలువను కాపాడటం ప్రతి రాజకీయ పార్టీ బాధ్యత అని ఆయన అన్నారు. అధికారంలో ఉన్న వారు తమ నిరసనలను అణచివేయాలని ప్రయత్నించినా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. దేశ ప్రజల ఓటు హక్కు విషయంలో రాజీపడబోమని రాహుల్ గాంధీ ప్రకటించారు.

ప్రజాస్వామ్యం కోసం ఉద్యమం

జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో ఇండియా కూటమి చేపట్టిన నిరసనలకు రాహుల్ గాంధీ నాయకత్వం వహిస్తున్నారు. పోలీసుల నిర్బంధం, ఆంక్షలు తమ ఉద్యమాన్ని నిలుపరించలేవని ఆయన వ్యాఖ్యలు చేశారు. ఇది కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన సమస్య మాత్రమే కాదని, దేశ ప్రజాస్వామ్య భవిష్యత్తుకు సంబంధించిన అంశమని రాహుల్ గాంధీ అభివర్ణించారు. ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమని, ప్రజలు స్వేచ్ఛగా తమ ప్రతినిధులను ఎన్నుకునే హక్కును ఎవరూ దెబ్బతీయకూడదని అన్నారు. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని మరోసారి స్పష్టం చేయడంతో ఢిల్లీ రాజకీయాల్లో ఈ వివాదం మరింత తీవ్రరూపం దాల్చింది.

రాహుల్ తరలింపులో ట్విస్ట్.. బస్సు టైర్ పంక్చర్





అడ్డుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు, హైడ్రామా

ఢిల్లీలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండ్‌తో చేపట్టిన నిరసనలో హైడ్రామా చోటుచేసుకుంది. రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ సహా విపక్ష నేతలను పోలీసులు అదుపులోకి తీసుకుని బస్సుల్లో తరలిస్తుండగా, రాహుల్ గాంధీ ప్రయాణిస్తున్న పోలీస్ బస్సును కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. అగ్రసేన్ కీ బావ్లీ ప్రాంతానికి చేరుకున్న సమయంలో బస్సు టైరు పంక్చర్ కావడంతో వాహనం కొద్దిసేపు నిలిచిపోయింది. కాంగ్రెస్ కార్యకర్తలే బస్సు టైర్లను పంక్చర్ చేశారని ఆ పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. దీంతో పోలీసులు మరో బస్సును ఏర్పాటు చేసి రాహుల్‌ను అక్కడి నుంచి తరలించారు.

నిరసనతో ఢిల్లీలో ఉద్రిక్తత

జంతర్ మంతర్ వద్ద నిరసనకు వెళ్లేందుకు ప్రయత్నించిన ఇండియా కూటమి నేతలను పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. రాహుల్, ప్రియాంక రోడ్డుపై నిరసనకు దిగగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. సీఈసీ రాజీనామా చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని రాహుల్ స్పష్టం చేశారు. దీంతో ఢిల్లీలో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది.



పది రోజుల ముందే అనుమతి కోరాం: సీజేపీ

- **జంతర్‌మంతర్ నిరసనపై పోలీసుల ఆంక్షలు**

ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద అక్టోబర్ 10న నిరసన చేపట్టేందుకు తాము పది రోజుల ముందుగానే పోలీసులకు సమాచారం ఇచ్చామని సీజేపీ తెలిపింది. సీజేపీ కోకన్వీనర్ సౌరవ్ దాస్ పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌లో నిరసనకు సంబంధించిన లేఖను సమర్పించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో ఈ ఆందోళన నిర్వహించనున్నట్లు పార్టీ పేర్కొంది. అయితే ఢిల్లీ పోలీసులు మాత్రం జంతర్‌మంతర్‌లో నిరసనలకు ముందస్తు అనుమతి తప్పనిసరని స్పష్టం చేశారు.

పోలీసుల నిబంధనలు

జంతర్‌మంతర్‌లో సమావేశం, ధర్నా, నిరసన నిర్వహించాలంటే సంబంధిత అనుమతి కోసం డీసీపీ, న్యూఢిల్లీ జిల్లా అధికారికి కనీసం పది రోజుల ముందే దరఖాస్తు చేయాలని ఢిల్లీ పోలీసులు తెలిపారు. అక్కడ గరిష్ఠంగా 1,000 మందికి మాత్రమే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. 1,000 నుంచి 50,000 మంది వరకు పాల్గొనే ఆందోళనలకు రాంలీలా మైదాన్, 50,000 మందికి పైగా ఉంటే బురారీని నిర్దేశించిన ప్రాంతాలుగా పేర్కొన్నారు. ఈ నిబంధనలు సుప్రీంకోర్టు 2018 తీర్పు నేపథ్యంలో అమల్లోకి వచ్చినట్లు పోలీసులు వివరించారు. మరోవైపు, తాము ముందుగానే సమాచారం ఇచ్చినా అనుమతి ఎందుకు అవసరమన్న ప్రశ్నను సీజేపీ లేవనెత్తింది.

ప్రీ-లాంచ్ పేరుతో రూ.500 కోట్ల మోసం!

- **350 మంది బాధితుల ఫిర్యాదు**

తెల్లాపూర్‌లో ప్రీలాంచ్ ప్రాజెక్టు పేరుతో త్రిపుర కన్‌స్ట్రక్షన్స్ తమను మోసం చేసిందని ఆరోపిస్తూ సుమారు 350 మంది బాధితులు హైదరాబాద్ సీసీఎస్ పోలీసులను ఆశ్రయించారు. "త్రిపుర నిర్వాణ" పేరుతో 2021లో ప్రకటించిన ప్రాజెక్టులో మార్కెట్ ధరల కంటే తక్కువకు ఫ్లాట్లు ఇస్తామని చెప్పడంతో పెట్టుబడులు పెట్టామని బాధితులు తెలిపారు. సుమారు రూ.500 కోట్లు వసూలు చేసినప్పటికీ నిర్మాణ పనులు ముందుకు సాగలేదని ఆరోపించారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, బీడీఎల్ ప్రస్తుత, మాజీ ఉద్యోగులు, పదవీ విరమణ చేసిన వారు కూడా బాధితుల్లో ఉన్నారని తెలిపారు.

పాత కేసులతో మళ్లీ ఆరోపణలు

డబ్బులు చెల్లించి ఏళ్లు గడుస్తున్నా కనీసం పునాది పనులు కూడా ప్రారంభం కాలేదని బాధితులు వాపోయారు. ప్రాజెక్టుకు కేటాయించిన భూమిని మరో నిర్మాణ సంస్థకు విక్రయించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇదే ప్రాజెక్టుకు సంబంధించి గతంలోనూ సీసీఎస్, సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగంలో కేసులు నమోదయ్యాయని తెలిపారు. టీజీరెరా ఎదుట కూడా ఫిర్యాదులు ఉన్నాయని పేర్కొన్నారు. తమ డబ్బును తిరిగి ఇప్పించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. రూ.500 కోట్ల మొత్తంపై దర్యాప్తు అనంతరం స్పష్టత వస్తుందని పోలీసులు తెలిపారు.

అడగడం జనసేన వంతు..

ఇవ్వడం టీడీపీ తంతు

స్థానికంలో కూటమి సయోధ్య సురాగాలు



స్థానిక ఎన్నికల ముంగిట కూటమి రాజకీయాల్లో కొత్త లెక్కలు మొదలయ్యాయి. అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి నడిచిన టీడీపీ, జనసేన, బీజేపీ.. స్థానిక సమరంలోనూ అదే ఐక్యత కొనసాగించాలని భావిస్తున్నాయి. గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలన్న విషయంలో మూడు పార్టీలకూ ఏకాభిప్రాయం ఉన్నా.. ఎక్కడ ఎవరు పోటీ చేయాలన్నదే ఇప్పుడు అసలు ప్రశ్నగా మారింది. అక్టోబర్ 6న ఉండవల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో జరిగిన భేటీ ఈ చర్చకు మరింత ప్రాధాన్యం తెచ్చింది. చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ పాల్గొన్న అల్పాహార భేటీ దాదాపు రెండు గంటలు సాగింది. 2024లో 175 అసెంబ్లీ స్థానాల్లో 164 చోట్ల కూటమి గెలుపొందింది. దాదాపు 57 శాతం ఓట్లు సాధించింది. అదే విజయాన్ని స్థానిక ఎన్నికల్లోనూ పునరావృతం చేయాలన్నది నాయకత్వ లక్ష్యం. అయితే అసెంబ్లీ లెక్కలను స్థానిక ఎన్నికలకు యథాతథంగా వర్తింపజేయడం సాధ్యం కాదు. గ్రామం, పట్టణం, వార్డు, మున్సిపాలిటీ.. ప్రతి చోటా సమీకరణాలు మారుతాయి. అభ్యర్థి వ్యక్తిగత బలం, సామాజిక సంబంధాలు, కుటుంబ ప్రభావం, స్థానిక సమస్యలు ఫలితాలను ప్రభావితం చేస్తాయి. అందుకే పార్టీ బలం కంటే స్థానికంగా ఎవరు గెలిపించగలరన్నదే సీట్ల పంపకానికి ప్రాతిపదిక కావాలన్న ఆలోచన ముందుకు వస్తోంది. ఒకవైపు కూటమి ఐక్యతను కాపాడాలి. మరోవైపు ప్రతి మిత్ర పక్షానికి రాజకీయంగా ఎదిగే అవకాశం కల్పించాలి. ఈ రెండింటి మధ్య సమతుల్యత సాధించడమే చంద్రబాబు, పవన్ కల్యాణ్ ముందున్న అసలు పరీక్షగా మారింది.

జనసేనకు సీట్లు కాదు.. రాజకీయ పునాది

జనసేన తన వాదనను స్పష్టంగా ముందుకు తెస్తోంది. తమ ఎమ్మెల్యేలు ఉన్న 21 నియోజకవర్గాల్లో స్థానిక సంస్థల నాయకత్వం కూడా తమ చేతిలో ఉంటే సమన్వయం మెరుగ్గా ఉంటుందని ఆ పార్టీ భావిస్తోంది. మేయర్, మున్సిపల్ చైర్మన్ పదవులతో పాటు సగం వరకు కౌన్సిలర్, కార్పొరేటర్ స్థానాలు కోరుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. కోస్తా, ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు, ఉత్తర రాంధ్రలో తమ సామాజిక, రాజకీయ ప్రభావాన్ని స్థానిక సంస్థల్లోకి మార్చుకోవాలన్నది జనసేన వ్యూహంగా కనిపిస్తోంది. కొన్ని ప్రాంతాల్లో సుమారు 30 శాతం స్థానాలు కోరుతున్నట్లు సమాచారం. రాయలసీమలో మాత్రం టీడీపీకి ఎక్కువ అవకాశాలు ఇవ్వడం ద్వారా కూటమి ప్రయోజనం పొందవచ్చని జనసేన భావిస్తోంది. అంటే జనసేనకు ఇప్పుడు ప్రధాన లక్ష్యం కేవలం పదవులు కాదు.. 2024 అసెంబ్లీ విజయాన్ని క్షేత్రస్థాయి సంస్థాగత బలంగా మార్చుకోవడం. టీడీపీ లెక్క మరోలా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విస్తృతమైన కేడర్, గ్రామస్థాయి సంస్థాగత నిర్మాణం ఆ పార్టీకి ప్రధాన బలం. స్థానిక ఎన్నికల్లో గెలిచే అవకాశమున్న అభ్యర్థికి ప్రాధాన్యం ఇవ్వాలన్నది టీడీపీ ఆలోచన. గతంలో అసెంబ్లీ పొత్తు నిష్పత్తినే స్థానిక ఎన్నికలకు వర్తింపజేయాలన్న భావన జనసేనలో అసంతృప్తికి కారణమైంది. ముఖ్యంగా పరిమిత శాతం సీట్లతో తమను కట్టిపడేయకూడదన్న భావన ఉంది. ఇప్పుడు ఎక్కడ ఏ పార్టీ బలంగా ఉందో అక్కడ ఆ పార్టీకి అవకాశం ఇవ్వాలన్న సంకేతాలు టీడీపీ వైపు నుంచి రావడం జనసేనకు కొంత ఊరటనిస్తోంది. బీజేపీకి ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నా.. స్థానిక ఎన్నికలను భవిష్యత్ విస్తరణకు వేదికగా చూస్తోంది. ఎమ్మెల్యేలు లేని ప్రాంతాల్లో కౌన్సిలర్, చైర్మన్ స్థానాల ద్వారా కేడర్‌ను పెంచుకోవాలని భావిస్తోంది. ఈ మూడు పార్టీల ప్రయోజనాలు ఢీకొనకుండా సర్దుబాటు చేయడం ఇప్పుడు నాయకత్వానికి పెద్ద సవాలు. ఒకరికి ఎక్కువ సీట్లు ఇస్తే మరొకరి కార్యకర్తల్లో అసంతృప్తి రావచ్చు. అందుకే సంఖ్య కంటే గెలుపు అవకాశాన్ని కేంద్రంగా చేసుకున్న ప్రాంతాలవారీ సర్దుబాటు కీలకంగా మారుతోంది.

రిజర్వేషన్ల తర్వాతే తుది లెక్క.. ఐక్యతే అసలు బలం

కూటమి సీట్ల పంపకానికి మరో ప్రధాన అడ్డంకి రిజర్వేషన్ల వ్యవహారం. బీసీ రిజర్వేషన్లపై న్యాయపరమైన అంశాలు పూర్తిగా స్పష్టతకు రావాల్సి ఉంది. ఏ పదవి ఏ వర్గానికి కేటాయించబడుతుందో తేలక ముందే అభ్యర్థుల ఎంపిక, సీట్ల పంపకం ఖరారు చేయడం కష్టమే. అందుకే ప్రస్తుతం జరుగుతున్న చర్చను తుది ఒప్పందంగా చూడటం తొందరపాటే. ఇది ముందస్తు బేరసారాల దశ. ఎవరి బలం ఎంత? ఎక్కడ ఎవరి కేడర్ బలంగా ఉంది? ఏ పార్టీకి అవకాశం ఇస్తే కూటమి గెలుస్తుంది? అనే ప్రశ్నలకు సమాధానాలు వెతుకుతున్నారు. సర్దుబాటు కుదరక పోతే 'ఫ్రెండ్లీ ఫైట్' అనే ఆలోచన కూడా వినిపిస్తున్నా.. అది కూటమి ప్రయోజనాలకు ప్రమాదకరమే. స్థానిక ఎన్నికల్లో మిత్రపక్షాలు పరస్పరం పోటీ చేస్తే గెలిచేది ఎవరో కంటే కూటమి ఐక్యత బలహీనపడే ప్రమాదమే ఎక్కువ. 2024 విజయానికి మూడు పార్టీల సమన్వయం ప్రధాన కారణాల్లో ఒకటి. అదే ఐక్యత స్థానిక ఎన్నికల్లోనూ కొనసాగితే గెలుపు అవకాశాలు పెరుగుతాయి. జనసేనకు ఇది సంస్థాగతంగా బలపడే అవకాశం. టీడీపీకి రాష్ట్ర వ్యాప్తంగా తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవాల్సిన పరీక్ష. బీజేపీకి కొత్త ప్రాంతాల్లో పునాది వేసుకునే అవకాశం. లక్ష్యాలు వేరు అయినా తుది గమ్యం మాత్రం ఒక్కటే కావాలి. కూటమి విజయం. జనసేన అడగడం మిత్రపక్ష హక్కు. టీడీపీ ఎక్కడ ఎంత ఇవ్వాలన్నది పెద్ద పార్టీగా తీసుకునే నిర్ణయం. బీజేపీ తన విస్తరణకు అవసరమైన స్థలం కోరడం సహజం. కానీ ఇచ్చిన చోట మిత్రపక్షం కోసం పనిచేయడం మూడు పార్టీల ఉమ్మడి బాధ్యత. స్థానిక ఎన్నికలను అసెంబ్లీ ఎన్నికల చిన్న రూపంగా చూడకూడదు. ఒక్కో వార్డు ఒక ప్రత్యేక సమీకరణం. ఒక్కో మున్సిపాలిటీ ఒక ప్రత్యేక రాజకీయ లెక్క. అందుకే కాగితంపై శాతాల కంటే క్షేత్రస్థాయి బలమే తుది ప్రమాణం కావాలి. అడగడం జనసేన వంతు.. ఇవ్వడం టీడీపీ తంతు.. కానీ గెలిపించడం మాత్రం మూడు పార్టీల ఉమ్మడి బాధ్యత. ఇదే స్థానిక సమరంలో కూటమి సయోధ్యకు అసలు సూత్రం.

అమృతనగర్‌లో చెత్త సమస్యకు చెక్!



ప్రొద్దుటూరు అమృతనగర్ పరిసరాల్లో చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లడంతో పాటు ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారన్న ఫిర్యాదులపై ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తక్షణమే స్పందించారు. ఇకపై ప్రాంతంలో ఎక్కడా చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు చేపట్టిన దీక్షా శిబిరం వద్దకు ఎంపీడీఓ, కొత్తపల్లి పంచాయతీ కార్యదర్శి చేరుకుని సమస్యను పరిశీలించారు. పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించి పరిసరాలను శుభ్రం చేయించారు. భవిష్యత్తులో చెత్త పేరుకుపోకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని స్థానికులకు హామీ ఇచ్చారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని ఎమ్మెల్యే తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలమని సూచించారు. చెత్త సమస్య పునరావృతం కాకుండా నిరంతరం పర్యవేక్షించాలని మున్సిపల్ కమిషనర్ అధికారులను ఆదేశించారు. సమస్యపై స్పందించి చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే, అధికారులకు అమృతనగర్ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

కెనాల్‌పై అక్రమ కల్వర్టు.. నిబంధనల కొరడా!



ప్రొద్దుటూరు మదూరు కెనాల్‌పై మున్సిపల్ అనుమతులు లేకుండా నిర్మించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కల్వర్టుపై నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ తెలిపారు. టీడీపీ నాయకులు, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు చేసిన ఫిర్యాదుపై కమిషనర్ స్పందించారు. టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్ అధికారులను సంఘటనా స్థలానికి పంపి కల్వర్టు నిర్మాణ పరిస్థితిని పరిశీలించారు. స్థానిక ప్రజలు, మహిళలు, ఫిర్యాదుదారులు, సంబంధిత వ్యక్తులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. కల్వర్టు ప్రజా ప్రయోజనానికి ఉపయోగపడుతుందని డాక్టర్ ఇంజినీర్ అమర్నాథ్‌రెడ్డి, సుబ్బారెడ్డి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అయితే ప్రజా అవసరం ఉన్నప్పటికీ నిబంధనల ప్రకారం అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. స్థానిక అవసరాలను పరిగణనలోకి తీసుకుంటూనే నిర్మాణాలు నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చర్యలు చేపడతామని కమిషనర్ తెలిపారు.

వేంపల్లి పంచాయతీకి ఆదాయమే ప్రాణాధారం



వేంపల్లి మేజర్ గ్రామపంచాయతీకి రావాల్సిన పన్నులు, ఇతర ఆదాయాలను పూర్తిస్థాయిలో రాబట్టి ఆర్థికంగా బలోపేతం చేయాలని పులివెందుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అధికారులను కోరారు. పంచాయతీ పరిధిలోని అక్రమ లేఅవుట్లను క్రమబద్ధీకరించి పన్నులు, బకాయిలు వసూలు చేస్తే సుమారు రూ.10 కోట్ల వరకు ఆదాయం సమకూరే అవకాశం ఉందన్నారు. వందల ఎకరాల్లో అనుమతులు లేకుండా లేఅవుట్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొంటూ, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. పార్కు, స్టేడియం ద్వారా వచ్చే ఆదాయాన్ని పంచాయతీ ఖాతాకు మళ్లించి రెవెన్యూ పెంచాలన్నారు. 71 మంది కార్మికులకు 24 నెలలుగా పెండింగ్ లో ఉన్న పీఎఫ్, ఈఎస్ ఐ, ఎల్ ఐసీ బకాయిలు సుమారు రూ.50 లక్షల వరకు ఉన్నాయని, రెండు రోజుల్లో పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారని తెలిపారు. కార్మికుల మూడు నెలల జీతాలు కూడా చెల్లిస్తామన్నారు. ప్రజలు పన్నులు చెల్లించేటప్పుడు అధికారిక రసీదు తీసుకోవాలని, ఆన్ లైన్ విధానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పంచాయతీని స్వర్ణ గ్రామంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్సీ తెలిపారు.

ఆసుపత్రి వ్యర్థాలు కాలువల్లో వేస్తే చర్యలు



మదూర్ కాలువపై కమిషనర్ ఆకస్మిక తనిఖీలుప్రొద్దుటూరులో ఆసుపత్రుల నుంచి వెలువడే బయోమెడికల్ వ్యర్థాలను మదూర్ కాలువలో వేస్తున్నారన్న ఫిర్యాదులపై మున్సిపల్ కమిషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కాలువ ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన సంబంధిత ఆసుపత్రుల వైద్యులతో మాట్లాడి వ్యర్థాల నిర్వహణపై సూచనలు చేశారు. బయోమెడికల్ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలు, కాలువలు, రహదారులు, ఖాళీ స్థలాల్లో వేయరాదని స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం వ్యర్థాలను వేర్వేరుగా సేకరించి, శాస్త్రీయ పద్ధతిలో నిల్వ చేసి, నిర్దేశిత విధానంలో తరలించి డిస్పోజల్ చేయాలని సూచించారు. నిర్లక్ష్యం వల్ల అంటువ్యాధులు, ప్రజారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. పెద్ద ఆసుపత్రులు వ్యర్థాల సేకరణ నుంచి డిస్పోజల్ వరకు ప్రతిరోజూ పర్యవేక్షించే ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ప్రజారోగ్యం విషయంలో రాజీ ఉండదని, నిబంధనలు ఉల్లంఘించే ఆసుపత్రులపై మున్సిపల్ చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



ప్రకృతి సంపదను కాపాడుకుందాం: సాయికృష్ణ

అమలాపురంలో వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మార్కెట్ వీధిలోని శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ మోడల్ ప్రాథమిక పాఠశాలలో అటవీశాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం.డి. సాయికృష్ణ మాట్లాడుతూ అడవులను పరిరక్షించడం ద్వారా ప్రకృతి సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.
అడవుల్లో నివసించే అరుదైన జంతువులు, నీటి కుక్కలు, నీటి పిల్లులు, జింకలు, తాబేళ్లను సంరక్షించాలని సూచించారు.
వన్యప్రాణులను వేటాడటం, చంపడం చట్టరీత్యా నేరమని, నిబంధనలు ఉల్లంఘిస్తే శిక్షలు ఉంటాయని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బీఎన్. సత్యనారాయణ, బీట్ ఆఫీసర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పండుగల వేడుకలతో విజయవాడకు కొత్త శోభ



విజయవాడ నగరం రానున్న పది రోజుల్లో పండుగల సందడితో కళకళలాడనుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన.. సరస్ మేళా, దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్-2.0 ఒకేసారి నిర్వహించడం నగరానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని చెప్పారు. ఈ నెల 13 నుంచి 30 వరకు పున్నమి ఘాట్‌లో 18 ఎకరాల్లో సరస్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తులతో సుమారు 650 స్టాళ్లు ఏర్పాటు చేస్తామని, 2,500 మంది ప్రతినిధులు పాల్గొంటారని వెల్లడించారు. ఈ నెల 15న రాష్ట్రపతి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని చెప్పారు. వివిధ రాష్ట్రాల సంప్రదాయ వంటకాలతో ఫుడ్ ఫెస్టివల్ కూడా నిర్వహిస్తామన్నారు. విజయవాడ ఉత్సవ్‌లో పిల్లలు, యువత కోసం 50కి పైగా విభాగాల్లో పోటీలు, లైవ్ కబడ్డీ, వాలీబాల్ పోటీలు ఉంటాయని తెలిపారు. వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, ప్రముఖులు విజయవాడకు రానున్న నేపథ్యంలో ప్రజలు, వ్యాపారులు నగరాన్ని అందంగా అలంకరించాలని, అతిథులకు విజయవాడ ఆతిథ్యాన్ని చాటాలని ఎంపీ కేశినేని చిన్ని పిలుపునిచ్చారు.

బీసీల హక్కులపై రాజీ లేదు



బీసీలకు దక్కాల్సిన రాజకీయ ప్రాతినిధ్యాన్ని కాపాడేందుకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి. బీసీ రిజర్వేషన్ల అంశంపై సుప్రీంకోర్టులో న్యాయపరమైన ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. అక్టోబర్ 12న జరగనున్న విచారణతో తదుపరి పరిణామాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉందన్నారు. బీసీ రిజర్వేషన్లను రాజకీయ ప్రయోజనాల కోసం మార్చడం సరికాదని పేర్కొన్నారు. అధికారులు రాజకీయ నాయకులు, కార్యకర్తల మాదిరిగా కాకుండా నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల్లో అధికార బలాన్ని ఎవరైనా ఉపయోగించినా అంతిమంగా ప్రజల తీర్పే నిర్ణయాత్మకమని అన్నారు. బీసీలకు న్యాయం జరిగే వరకు తమ గొంతు వినిపిస్తూనే ఉంటామని రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి స్పష్టం చేశారు.

కార్యకర్తలకు వైసీపీ అండ.. గుర్తింపు కార్డులతో భరోసా



వేంపల్లి మండలంలో వైసీపీ కార్యకర్త సయ్యద్ దౌలత్ భాషకు పార్టీ మండల కన్వీనర్ కె. చంద్ర ఓబుల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మునీర్ గుర్తింపు కార్డును అందజేశారు. పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలకు గుర్తింపు, భద్రత, భరోసా కల్పించడమే లక్ష్యమని వారు తెలిపారు. గుర్తింపు కార్డు పొందిన ప్రతి కార్యకర్తకు ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే రూ.5 లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యం వర్తిస్తుందని చంద్ర ఓబుల్ రెడ్డి వెల్లడించారు. గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంలో కార్యకర్తల పాత్ర కీలకమని పేర్కొన్నారు. పార్టీ కోసం నిరంతరం పనిచేసే వారికి అవసరమైన సమయంలో అండగా ఉంటామని స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు సమష్టిగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

సూర్యఘర్ సద్వినియోగం చేసుకోవాలి



ముమ్మిడివరం నియోజకవర్గ ప్రజలు ప్రధానమంత్రి సూర్యఘర్ -ముఫ్త్ బిజిలీ యోజనను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు పిలుపునిచ్చారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులు, కూటమి నాయకులతో కలిసి పథకంపై అవగాహన కల్పించారు. ఇళ్లపై సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ ఖర్చులు తగ్గడంతో పాటు పర్యావరణాన్ని, సహజ వనరులను పరిరక్షించవచ్చన్నారు. అర్హులైన ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ప్రభుత్వ సహకారంతో ఉచితంగా సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసే అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. పథకం కింద 1 కిలోవాట్ కు రూ.30 వేలు, 2 కిలోవాట్లకు రూ.60 వేలు, 3 కిలోవాట్లకు గరిష్ఠంగా రూ.78 వేల వరకు కేంద్ర సాయం లభిస్తుందని వివరించారు. విద్యుత్ సమస్యలపైవెంటనే స్పందించాలని, హై, లో వోల్టేజ్ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.



యూపీఐపై ఛార్జీ..అసలు లెక్క ఇదే!

- **సున్నా ఛార్జీ ఇక మర్చిపోవాల్సిందేనా?**
- **వచ్చే గురువారం నుంచి కొత్త విధానం అమల్లోకి**

దేశంలో డిజిటల్ చెల్లింపుల రూపురేఖలను యూపీఐ పూర్తిగా మార్చేసింది. చిన్న టీ దుకాణం నుంచి పెద్ద షాపింగ్ మాల్ వరకు, కూరగాయల బండి నుంచి ఆన్‌లైన్ వ్యాపారం వరకు ఇప్పుడు ఫోన్ తీసి క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే చెల్లింపు పూర్తవుతోంది. నగదు జేబులో పెట్టుకుని తిరగాల్సిన అవసరం తగ్గింది. చిల్లర కోసం వెతకాల్సిన పని లేదు. ఏటీఎంకు వెళ్లాల్సిన అవసరం కూడా చాలా వరకు తగ్గిపోయింది. ఈ సౌకర్యం వెనుక మాత్రం భారీ సాంకేతిక వ్యవస్థ పనిచేస్తోంది. సర్వర్లు, ఇంటర్నెట్ నెట్‌వర్క్‌లు, సైబర్ భద్రత, మోసాలను అరికట్టే వ్యవస్థలు నిరంతరం పనిచేయాలి. వీటన్నింటికీ ఖర్చు అవుతుంది. ఇప్పటివరకు యూపీఐ ద్వారా జరిగే చాలా వ్యాపార లావాదేవీలకు వ్యాపారులపై ప్రత్యేక ఛార్జీ ఉండేది కాదు. ఇప్పుడు ఆ విధానంలో మార్పు వస్తోంది. అక్టోబర్ 15 నుంచి కొన్ని అర్హత కలిగిన రూ.2,000కు పైబడిన వ్యాపార లావాదేవీలపై 0.4 శాతం మర్చంట్ డిస్కౌంట్ రేట్ అంటే ఎండీఆర్ అమల్లోకి రానుంది. ఈ డబ్బును వినియోగదారుడి నుంచి నేరుగా వసూలు చేయరు. ప్రధానంగా వ్యాపార లావాదేవీకి సంబంధించిన చెల్లింపు వ్యవస్థలో ఈ రుసుము ఉంటుంది. ఇది యూపీఐకి పెద్ద మార్పు. ఇంతకాలం "చార్జీ లేకుండా డిజిటల్ చెల్లింపు" అన్న విధానం కొనసాగింది. ఇప్పుడు "యూపీఐని నడపడానికి అయ్యే ఖర్చును ఎవరు భరించాలి?" అన్న ప్రశ్న ముందుకు వచ్చింది. యూపీఐకి కొంత ఆదాయం రావడం అవసరమే. కానీ దాని వల్ల దేశానికి వచ్చే మొత్తం లాభం తగ్గిపోకూడదు. ఇదే ఇప్పుడు అసలు చర్చ.

• యూపీఐ బలపడాలి.. భారత్ నష్టపోకూడదు

యూపీఐ ఇప్పుడు కేవలం ఒక మొబైల్ చెల్లింపు సౌకర్యం కాదు. కోట్లాది భారతీయుల రోజువారీ జీవితంలో భాగమైంది. కాబట్టి దాన్ని నిర్వహించడానికి అవసరమైన డబ్బు గురించి చర్చ జరగడం సహజమే. సాంకేతిక వ్యవస్థను బలంగా ఉంచాలి. సైబర్ మోసాలను అరికట్టాలి. కోట్లాది లావాదేవీలను ఒకేసారి నిర్వహించే సామర్థ్యాన్ని పెంచాలి. భవిష్యత్తులో డిజిటల్ చెల్లింపులు మరింత పెరిగినా వ్యవస్థ ఎలాంటి ఇబ్బంది లేకుండా పనిచేయాలి. ఇందుకు స్థిరమైన ఆర్థిక వనరులు అవసరం. కానీ ఆ డబ్బును సమకూర్చే విధానం కూడా ప్రజలకు, చిన్న వ్యాపారులకు అనుకూలంగా ఉండాలి. డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించాల్సిన సమయంలో వాటిపై ఎక్కువ భారం పడకుండా చూడాలి. ఒకవైపు యూపీఐ నిర్వహణకు అవసరమైన ఆదాయం రావాలి. మరోవైపు చిన్న వ్యాపారి వెనక్కి తగ్గకూడదు. కస్టమర్ నగదువైపు తిరిగి వెళ్లకూడదు. ప్రభుత్వానికి లభించే పారదర్శకత తగ్గకూడదు. యూపీఐ వల్ల దేశానికి వచ్చిన మొత్తం ప్రయోజనం, దాని నిర్వహణకు అయ్యే మొత్తం ఖర్చు కంటే ఎక్కువగా ఉండేలా విధానం ఉండాలి. యూపీఐ వల్ల ప్రజలకు సమయం ఆదా అయింది. వ్యాపారులకు నగదు నిర్వహణ భారం తగ్గింది. బ్యాంకులకు డిజిటల్ సమాచారం అందింది. చిన్న వ్యాపారులకు రుణాల అవకాశాలు మెరుగయ్యాయి. ప్రభుత్వానికి ఆర్థిక లావాదేవీలపై మరింత స్పష్టత వచ్చింది. ఇవన్నీ దేశ ఆర్థిక వ్యవస్థకు కనిపించని పెద్ద లాభాలు. అందుకే యూపీఐపై ఛార్జీ విధించే నిర్ణయాన్ని కేవలం "కొత్త పన్ను"గా చూడటం సరైంది కాదు. అదే సమయంలో "ఛార్జీ చిన్నదే కదా" అని తేలిగ్గా తీసుకోవడం కూడా సరైంది కాదు. యూపీఐకి ఆదాయం రావాలి.. కానీ ఆ ఆదాయం కోసం దేశ ఆర్థిక వ్యవస్థ నష్టపోకూడదు. రూ.100 వసూలు చేసి రూ.100 కంటే ఎక్కువ విలువ కోల్పోతే ఆ లెక్కలో చివరికి గెలిచేది చెల్లింపు వ్యవస్థ కాదు.. నష్టపోయేది దేశమే. అందుకే యూపీఐ భవిష్యత్తు కోసం సరైన సమతుల్యతే అసలు పరిష్కారం.

• యూపీఐ వల్ల ఎంత ఆదా?

యూపీఐని నడపడానికి ఎంత ఖర్చు అవుతుందో సులభంగా లెక్కించవచ్చు. సర్వర్లు ఏర్పాటు చేయాలి. వాటిని నిరంతరం పనిచేయించాలి. కోట్లాది లావాదేవీలను ఒకేసారి నిర్వహించాలి. మోసపూరిత లావాదేవీలను గుర్తించాలి. సైబర్ దాడుల నుంచి వ్యవస్థను కాపాడాలి. డేటాను భద్రంగా ఉంచాలి. ఇవన్నీ బ్యాంకులు, చెల్లింపు సంస్థలు, సాంకేతిక సంస్థలకు ఖర్చే. కానీ యూపీఐ వల్ల దేశానికి ఎంత ఆదా అవుతోందో ఒకే చోట లెక్క కనిపించదు. ఆ లాభం అనేక చోట్ల విస్తరించి ఉంటుంది. ఒక చిన్న దుకాణాన్ని ఉదాహరణగా తీసుకుంటే విషయం సులభంగా అర్థమవుతుంది. గతంలో రోజంతా వచ్చిన నగదును వ్యాపారి లెక్కించాలి. చిల్లర సిద్ధంగా పెట్టుకోవాలి. డబ్బును సురక్షితంగా దాచుకోవాలి. రోజు ముగిసిన తర్వాత బ్యాంకులో జమ చేయాలి. బ్యాంకుకు వెళ్లేందుకు సమయం కావాలి. నగదు పోయే ప్రమాదం ఉంటుంది. నకిలీ నోట్ల భయం ఉంటుంది. ఇప్పుడు కస్టమర్ ఫోన్ ద్వారా చెల్లిస్తే ఈ సమస్యల్లో చాలా వరకు ఉండవు. డబ్బు నేరుగా డిజిటల్ రూపంలో వస్తుంది. లావాదేవీ రికార్డు కూడా ఉంటుంది. కస్టమర్‌కు కూడా ప్రయోజనం ఉంటుంది. నగదు తీసుకురావాల్సిన అవసరం ఉండదు. ఏటీఎంకు వెళ్లాల్సిన పని తగ్గుతుంది. చిల్లర సమస్య ఉండదు. అంటే యూపీఐ ఒక్క చెల్లింపును మాత్రమే సులభం చేయలేదు. వ్యాపారి, కస్టమర్ ఇద్దరి సమయాన్ని కూడా ఆదా చేసింది. ఈ సమయానికి కూడా ఒక విలువ ఉంటుంది. ప్రయాణ ఖర్చు తగ్గుతుంది. నగదు నిర్వహణ ఖర్చు తగ్గుతుంది. డబ్బు భద్రత పెరుగుతుంది. ఇవన్నీ కలిపి చూస్తే యూపీఐ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు వచ్చిన లాభం చాలా పెద్దదిగా ఉంటుంది. కానీ ఆ లాభం మొత్తం యూపీఐ సంస్థ ఖాతాలో ఆదాయంగా కనిపించదు. అందుకే యూపీఐ ఖర్చును లెక్కించేటప్పుడు దాని వల్ల ప్రజలకు, వ్యాపారులకు, బ్యాంకులకు వచ్చిన ఆదాను కూడా చూడాలి.

• చిన్న వ్యాపారికి యూపీఐ బలం

యూపీఐ వల్ల చిన్న వ్యాపారుల జీవితంలో వచ్చిన మరో పెద్ద మార్పు డిజిటల్ రికార్డు. ఒక చిన్న దుకాణదారుడు రోజుకు ఎంత అమ్మాడు? ఎంత డబ్బు వచ్చింది? ఏ రోజుల్లో వ్యాపారం ఎక్కువగా జరిగింది? వంటి విషయాలు ఇప్పుడు సులభంగా తెలుసుకోవచ్చు. నగదు వ్యాపారంలో ఈ లెక్కలు కాగితాలపై ఉండొచ్చు. కొన్ని సందర్భాల్లో అసలు రికార్డే ఉండకపోవచ్చు. కానీ డిజిటల్ చెల్లింపులకు లావాదేవీ వివరాలు ఉంటాయి. ఇది వ్యాపారికి మాత్రమే కాదు, బ్యాంకులకు కూడా ఉపయోగపడుతుంది. ఉదాహరణకు ఒక చిన్న వ్యాపారి రుణం కోసం బ్యాంకును సంప్రదించాడనుకుందాం. అతని వ్యాపారం ఎంత జరుగుతోంది? నెలకు ఎంత డబ్బు వస్తోంది? చెల్లింపులు ఎలా ఉన్నాయి? అనే విషయాలను అర్థం చేసుకోవడానికి డిజిటల్ లావాదేవీల రికార్డులు ఉపయోగపడతాయి. గతంలో బ్యాంకుకు ఇవి స్పష్టంగా కనిపించకపోవచ్చు. దీంతో చిన్న వ్యాపారికి రుణం పొందడం కష్టంగా ఉండేది. ఇప్పుడు డిజిటల్ లావాదేవీలు అతని వ్యాపారానికి ఒక రకమైన ఆధారంగా మారుతున్నాయి. అంటే యూపీఐ కేవలం డబ్బు పంపించే పద్ధతి కాదు. చిన్న వ్యాపారిని బ్యాంకింగ్ వ్యవస్థకు మరింత దగ్గర చేసింది. వ్యాపారం పెంచుకోవడానికి రుణం తీసుకునే అవకాశం మెరుగవుతుంది. లెక్కలు నిర్వహించడం సులభమవుతుంది. ఆదాయం గురించి స్పష్టత వస్తుంది. ప్రభుత్వానికి కూడా ప్రయోజనం ఉంటుంది. డిజిటల్ లావాదేవీలు పెరిగితే వ్యాపార కార్యకలాపాలపై స్పష్టమైన రికార్డు ఉంటుంది. దీంతో పన్నులు సక్రమంగా చెల్లించే అవకాశం పెరుగుతుంది. నగదులో జరిగే కొన్ని లావాదేవీలు ప్రభుత్వానికి కనిపించకపోవచ్చు. కానీ డిజిటల్ లావాదేవీలకు ఆనవాళ్లు ఉంటాయి. అందువల్ల యూపీఐ వల్ల వచ్చిన ప్రయోజనాన్ని కేవలం "ఎంత డబ్బు సంపాదించింది?" అని అడిగి లెక్కించలేం. వ్యాపారికి వచ్చిన సౌకర్యం, బ్యాంకుకు వచ్చిన సమాచారం, ప్రభుత్వానికి వచ్చిన పారదర్శకత, ప్రజలకు ఆదా అయిన సమయం కూడా యూపీఐ విలువలో భాగమే.


• బ్యాంకులకు కూడా తగ్గిన భారం

యూపీఐ పెరగడంతో బ్యాంకింగ్ వ్యవస్థలో నగదు నిర్వహణ భారం కూడా కొంత తగ్గుతుంది. నగదు అంటే కేవలం నోట్లు ముద్రించడం మాత్రమే కాదు. వాటిని ఒక చోటు నుంచి మరో చోటుకు తరలించాలి. భద్రంగా నిల్వ చేయాలి. ఏటీఎంలలో పెట్టాలి. బ్యాంకు శాఖల్లో లెక్కించాలి. వ్యాపారుల నుంచి వచ్చిన నగదును స్వీకరించాలి. మళ్లీ అవసరమైన చోటుకు పంపాలి. ఈ మొత్తం ప్రక్రియకు సిబ్బంది, వాహనాలు, భద్రతా ఏర్పాట్లు అవసరం. ఖర్చు కూడా ఉంటుంది. ప్రజలు డిజిటల్ చెల్లింపులు ఎక్కువగా ఉపయోగిస్తే నగదు నిర్వహణ అవసరం కొంత తగ్గుతుంది. ఉదాహరణకు ఒక వ్యాపారి రోజూ పెద్ద మొత్తంలో నగదును బ్యాంకులో జమ చేయాల్సి వస్తే అతనికి సమయం పడుతుంది. బ్యాంకు సిబ్బందికి కూడా ఆ నగదును లెక్కించాలి. రవాణా, భద్రత వంటి అదనపు ఏర్పాట్లు అవసరం కావచ్చు. అదే మొత్తంలో ఎక్కువ భాగం డిజిటల్‌గా వస్తే ఈ ప్రక్రియ చాలా సులభమవుతుంది. ఒక వైపు యూపీఐని నడపడానికి ఖర్చు అవుతుంది. మరో వైపు నగదు నిర్వహణలో ఉండే అనేక ఖర్చులను అది తగ్గిస్తుంది. అందుకే "యూపీఐకి ఖర్చు ఉంది కాబట్టి ఛార్జీ విధించాలి" అని మాత్రమే చెప్పడం పూర్తి లెక్క కాదు. "యూపీఐ వల్ల ఎక్కడెక్కడ ఖర్చు తగ్గింది?" అనే ప్రశ్న కూడా అడగాలి. అంతేకాదు, డిజిటల్ చెల్లింపుల వల్ల ఆర్థిక కార్యకలాపాలు వేగంగా సాగుతాయి. వ్యాపారి డబ్బు కోసం ఎక్కువసేపు వేచి ఉండాల్సిన అవసరం తగ్గుతుంది. లావాదేవీ పూర్తయిన వెంటనే రికార్డు ఏర్పడుతుంది. వ్యాపార లెక్కలు త్వరగా సరిచూసుకోవచ్చు. బ్యాంకులకు కూడా డిజిటల్ రికార్డుల ఆధారంగా కస్టమర్ల ఆర్థిక కార్యకలాపాలను అర్థం చేసుకోవచ్చు. ఇవన్నీ కలిపి దేశ ఆర్థిక వ్యవస్థలో సమయాన్ని, శ్రమను, కొన్ని ఖర్చులను ఆదా చేస్తాయి. అందుకే యూపీఐ విలువను కేవలం ఒక చెల్లింపుపై వచ్చే రుసుముతో కొలవడం సరైన పద్ధతి కాదు.



• రూ.100 వస్తే.. ఎంత పోతుంది?

ఇప్పుడు 0.4 శాతం ఎండీఆర్ వల్ల ఏర్పడే అసలు ప్రశ్న ఇదే. ఒక లావాదేవీపై పడే ఛార్జీ చిన్నదిగానే కనిపించవచ్చు. కానీ దేశవ్యాప్తంగా కోట్లాది లావాదేవీలు జరిగే సమయంలో ఆ చిన్న మొత్తం పెద్ద మొత్తంగా మారుతుంది. ఆ డబ్బు యూపీఐ వ్యవస్థను మరింత బలంగా చేయడానికి ఉపయోగపడితే దానికి ప్రయోజనం ఉంటుంది. సర్వర్లు మెరుగుపడాలి. భద్రత పెరగాలి. మోసాలను అరికట్టే వ్యవస్థలు మరింత బలపడాలి. చెల్లింపులు ఎలాంటి అంతరాయం లేకుండా జరగాలి. ఇందుకోసం డబ్బు అవసరం. ఆ డబ్బు ఎక్కడి నుంచి రావాలి అన్నదానిపై చర్చ అవసరం. అయితే మరోవైపు వ్యాపారులపై అదనపు ఖర్చు పెరగడం వల్ల వారు ఏం చేస్తారో కూడా చూడాలి. కొందరు ఆ ఖర్చును తమ ఉత్పత్తుల ధరల్లో కలిపే అవకాశం ఉంది. మరికొందరు డిజిటల్ చెల్లింపుల కంటే నగదును ప్రోత్సహించే అవకాశం ఉంది. ముఖ్యంగా చిన్న వ్యాపారులకు ప్రతి అదనపు ఖర్చు కూడా భారమే. యూపీఐ ఉపయోగం తగ్గి నగదు మళ్లీ పెరిగితే దాని ప్రభావం కేవలం ఒక వ్యాపారిపై ఉండదు. నగదు నిర్వహణకు సంబంధించిన పాత ఖర్చులు కూడా మళ్లీ పెరగవచ్చు. అందుకే ఎండీఆర్ నిర్ణయాన్ని చాలా జాగ్రత్తగా చూడాలి. ఉదాహరణకు యూపీఐ ద్వారా రూ.100 అదనపు ఆదాయం వస్తే, ఆ ఛార్జీ కారణంగా వ్యాపారం, డిజిటల్ చెల్లింపులు, పన్ను ఆదాయం, సమయ ఆదా కలిపి రూ.150 విలువ తగ్గిపోతే దేశానికి అది లాభం కాదు. మరోవైపు రూ.100 ఆదాయంతో యూపీఐ భద్రత, సామర్థ్యం మెరుగుపడి దేశానికి రూ.200 విలువైన ప్రయోజనం వస్తే అది ఉపయోగకరమైన నిర్ణయం అవుతుంది. అందుకే అసలు లెక్క "ఎంత ఛార్జీ వసూలు చేశాం?" అన్నది కాదు. "ఆ ఛార్జీ వల్ల దేశానికి చివరికి ఎంత లాభం మిగిలింది?" అన్నదే ముఖ్యమైన ప్రశ్న.



ఒక సభ.. కొన్ని ఈలలు.. ముప్పై సెకన్ల వీడియో.. ఆ తర్వాత దేశవ్యాప్తంగా రాజకీయ రచ్చ! అన్నమయ్య జిల్లా మదనపల్లిలో జరిగిన కార్యక్రమం అసలు ఉద్దేశాన్ని దాటి ఇప్పుడు ఒక పెద్ద రాజకీయ ప్రశ్నగా మారింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రసంగిస్తుండగా కొందరు యువకులు కేకలు, నినాదాలతో హడావుడి చేశారు. ''ఒక్క నిమిషం ఆగండి.. నా మాట వినండి'' అంటూ ఆమె సభను అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. చివరకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా మైక్ అందుకుని వారిని మందలించడంతో పరిస్థితి సద్దుమణిగింది. అంతటితో కథ ముగిసిపోయి ఉంటే ఇది ఒక సాధారణ సభా ఘటనగానే మిగిలేది. కానీ ముప్పై సెకన్ల వీడియో బయటకు వచ్చింది.. దానికి కొత్త అర్థం వచ్చింది.. ఆ అర్థానికి రాజకీయ రంగు పులిమారు! ఇది నిరుద్యోగ యువత ఆగ్రహమా? నాయకులను చూసిన ఉత్సాహమా? నిజం ఏది? మరోవైపు లక్ష కోట్ల పెట్టుబడులతో రాయలసీమను ఉద్యాన పంటల కేంద్రంగా మార్చే భారీ ప్రాజెక్టుల చర్చ మొత్తం మరుగునపడిపోయింది. కాంగ్రెస్ దీన్ని యువత నిరసనగా చూపిస్తే.. కూటమి వర్గాలు అది కార్యకర్తల అత్యుత్సాహమేనంటున్నాయి. ఒకే దృశ్యానికి రెండు కథలు.. అసలు వాస్తవం ఎక్కడ? మదనపల్లి ఘటన వెనుక రాజకీయ వ్యూహం ఏమిటి? సోషల్ మీడియా ఎలా ఒక చిన్న సంఘటనను జాతీయ చర్చగా మార్చింది? అసలు మదనపల్లి మధనం ఏమిటి?

మదనపల్లి మధనం..

అంతర్మథనమా.. మేధోమథనమా?



- మదనపల్లి నుంచి దేశవ్యాప్త చర్చ
- వీడియో వెనుక రాజకీయం

ఆంధ్రప్రదేశ్‌లోని అన్నమయ్య జిల్లా మదనపల్లిలో జరిగిన సభ ఇప్పుడు సాధారణ ప్రభుత్వ కార్యక్రమం పరిధిని దాటి జాతీయ స్థాయిలో చర్చకు దారితీసింది. ఒక చిన్న సంఘటన.. ఒక చిన్న వీడియో.. దానికి భిన్నమైన రెండు రాజకీయ అర్థాలు ఇప్పుడు అసలు కథగా మారాయి. సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలుగులో ప్రసంగిస్తున్న సమయంలో కొందరు యువకులు ఈలలు, కేకలు, నినాదాలతో హడావుడి చేశారు. ఆమె రెండుసార్లు "ఒక్క నిమిషం ఆగండి.. నా మాట వినండి" అంటూ సభను అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేశారు. పరిస్థితి వెంటనే అదుపులోకి రాకపోవడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా మైక్ అందుకున్నారు. "కేంద్ర మంత్రి మాట్లాడుతుంటే క్రమశిక్షణ లేకుండా ప్రవర్తించడం మంచి పద్ధతి కాదు. సభకు ఒక గౌరవం ఉంటుంది. బయటకు వచ్చాక ఎన్ని నినాదాలైనా ఇవ్వండి.. ఇక్కడ కాదు" అంటూ యువకులను గట్టిగా మందలించారు. ముఖ్యమంత్రి హెచ్చరికతో సభ కొద్దిసేపట్లోనే ప్రశాంతమైంది. నిర్మలా సీతారామన్ తన ప్రసంగాన్ని కొనసాగించారు. ఇంతవరకు చూస్తే ఇది పెద్ద సభలో చోటుచేసుకున్న ఒక అవాంఛనీయ ఘటనగా మాత్రమే కనిపిస్తుంది. కానీ రాజకీయాల్లో ప్రతి దృశ్యానికి మరో అర్థం వెతికే పరిస్థితి ఉంది. సభలో జరిగిన సంఘటన కంటే దాని తర్వాత బయటకు వచ్చిన ముప్పై సెకన్ల వీడియోనే పెద్ద చర్చగా మారింది. వీడియోకు ఒక అర్థం ఇచ్చారు. ఆ అర్థానికి రాజకీయ రంగు పులిమారు. ఆ తర్వాత అదే వీడియో దేశవ్యాప్తంగా మరో కథగా ప్రయాణించింది. అసలు అక్కడ ఏం జరిగింది? యువకులు ఎందుకు అరిచారు? అది నిరుద్యోగ యువత ఆగ్రహమా? లేక తమ నాయకులను చూసిన ఉత్సాహమా? ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం రాకముందే రాజకీయ వ్యాఖ్యానాలు మొదలయ్యాయి. ఇదే ఇప్పుడు మదనపల్లి మధనం. సంఘటన ఒకటి కాగా, దాని అర్థాలు అనేకంగా మారడం ఈ ఘటనకు ప్రత్యేకతగా నిలిచింది.

• లక్ష కోట్ల పెట్టుబడుల వేదిక

మదనపల్లి సభ వెనుక ఉన్న అసలు నేపథ్యం కూడా ఎంతో కీలకం. రాయలసీమను ఉద్యాన పంటల ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో భారీ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టిన కార్యక్రమం అది. సుమారు లక్ష కోట్ల రూపాయల స్థాయి పెట్టుబడులతో ప్రభుత్వ, ప్రైవేటు రంగాలను కలిపి ప్రాంత ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చే ప్రయత్నంగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చూపించింది. పది జిల్లాల్లో వివిధ క్లస్టర్ల ఏర్పాటు, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల అభివృద్ధి, గ్లోబల్ హార్టికల్చర్ హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ వంటి ప్రతిపాదనలు ఈ కార్యక్రమంలో ప్రస్తావనకు వచ్చాయి. రైతులు పండించే పంటకు కేవలం మార్కెట్ కల్పించడం కాకుండా, ప్రాసెసింగ్, నిల్వ, ఎగుమతులు, విలువ ఆధారిత పరిశ్రమల ద్వారా కొత్త అవకాశాలు సృష్టించాలన్నది ప్రధాన ఉద్దేశంగా కనిపించింది. ఇలాంటి ప్రాధాన్యం ఉన్న కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, యువ మంత్రి నారా లోకేశ్, రిలయన్స్ ప్రతినిధులు పాల్గొనడం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. అనంత్ అంబానీ ''నన్ను ఆంధ్ర బిడ్డగా భావించండి'' అనే భావోద్వేగ స్పందన కూడా సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సహజంగానే యువతలో ఉత్సాహం కనిపించవచ్చు. నాయకులను దగ్గరగా చూడటం, ప్రముఖ పారిశ్రామిక ప్రతినిధులను చూడటం, పెద్ద పెట్టుబడుల ప్రకటనలు వినడం వంటి అంశాలు సభలో ఉన్నవారిని ఉత్సాహపరచడం సహజం. అయితే ఆ ఉత్సాహం హద్దు దాటితే అది సభా క్రమశిక్షణ సమస్యగా మారుతుంది. కేంద్ర ఆర్థిక మంత్రి ప్రసంగిస్తున్న సమయంలో ఈలలు, కేకలు వేయడం ఏ కోణంలో చూసినా సమర్థించదగిన చర్య కాదు. అదే సమయంలో ఆ అరుపులను నిరుద్యోగ యువత ఆగ్రహంగా చిత్రీకరించడానికి కూడా స్పష్టమైన ఆధారం అవసరం. ఒక యువకుడు అరవడం వెనుక కారణం ఏమిటో తెలుసుకోకుండా, మొత్తం గుంపు ఉద్దేశాన్ని నిర్ణయించడం కూడా సరైన పద్ధతి కాదు. సభలో జరిగిన అసలు ఘటనను వాస్తవంగా చూడాలి. దానికి రాజకీయ అర్థం ఇవ్వడం తర్వాతి విషయం. కానీ ఇక్కడ ఆ క్రమం తారుమారైంది.

• వీడియోకు రాజకీయ రంగు

మదనపల్లి ఘటనలో అసలు మలుపు సోషల్ మీడియాలో మొదలైంది. సభలో యువకుల హడావుడికి సంబంధించిన ముప్పై సెకన్ల వీడియో బయటకు వచ్చింది. ఒక ఎక్స్ వినియోగదారు ''విత్త మంత్రి జో బోలీ సునో.. జనతా బోలీ పహలే నౌకరీ దో'' అనే వ్యాఖ్యతో ఆ వీడియోను ప్రచారం చేశారు. ఆ తర్వాత కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ దాన్ని పంచుకున్నారు. ప్రజల్లో ఎంత ఆగ్రహం ఉందో కేంద్ర మంత్రి స్వయంగా చూస్తున్నారని, ముఖ్యమంత్రి ప్రజలను నిశ్శబ్దం చేయాల్సి వచ్చిందన్న భావనతో ఆయన రాజకీయ వ్యాఖ్యానం చేశారు. ఈ ఒక్క పోస్టుతో మదనపల్లి ఘటన స్థానిక సభ పరిధిని దాటి దేశవ్యాప్త రాజకీయ చర్చలోకి వెళ్లింది. నిరుద్యోగం, ఉద్యోగాల కల్పన, యువత అసంతృప్తి వంటి విస్తృత అంశాలకు ఈ చిన్న వీడియోను అనుసంధానించారు. రాజకీయ ప్రచార దృష్టితో చూస్తే ఇది ప్రభావవంతమైన వ్యూహం కావచ్చు. ఒక చిన్న వీడియోకు ఒక పెద్ద కథను జతచేస్తే దాని ప్రభావం వేగంగా పెరుగుతుంది. అయితే రాజకీయ ప్రచారం ఒక విషయం.. వాస్తవ నిర్ధారణ మరో విషయం. వీడియోలో వినిపించిన శబ్దం ఒకటి.. దానికి ఇచ్చిన అర్థం మరొకటి. యువకులు నిజంగా ఉద్యోగాల కోసం నినాదాలు చేశారా? లేక తమకు నచ్చిన నాయకులను చూసి ఉత్సాహంతో కేకలు వేశారా? ఈ రెండు అంశాల మధ్య చాలా పెద్ద తేడా ఉంది. ఉద్యోగాల కోసం నినాదాలు చేశారని చెప్పాలంటే ఆ నినాదాలు స్పష్టంగా వినిపించాలి. సభలో ఉన్న ప్రత్యక్ష సాక్షులు అదే విషయాన్ని ధృవీకరించాలి. సంబంధిత వీడియోలో స్పష్టమైన ఆధారం ఉండాలి. కేవలం శబ్దం ఆధారంగా ఒక పెద్ద రాజకీయ నిర్ధారణకి రావడం ప్రమాదకరం. సోషల్ మీడియా కాలంలో ఇదే ప్రధాన సమస్య. ముందుగా వీడియో వస్తోంది.. తర్వాత దానికి అర్థం వెతుకుతున్నారు. ముందుగా రాజకీయ తీర్పు వస్తోంది.. తర్వాత ఆధారాలు వెతుకుతున్నారు. ఈ పద్ధతి కొనసాగితే ఏ సభలో జరిగిన చిన్న ఘటనైనా కొన్ని గంటల్లో దేశవ్యాప్త రాజకీయ కథగా మారే అవకాశం ఉంది. మదనపల్లి ఘటన ఆ ప్రమాదాన్ని మరోసారి బయట పెట్టింది.



అధికార పక్షానికీ బాధ్యతే

మదనపల్లి ఘటనపై కూటమి నేతల వివరణను కూడా పూర్తిగా విస్మరించలేం. నిర్మలా సీతారామన్ అక్కడ ఉన్న యువకులు టీడీపీ, జనసేన కార్యకర్తలేనని, తమ నాయకులను చూసిన ఉత్సాహంతోనే కేకలు వేశారని చెప్పారు. చంద్రబాబు కూడా జైరాం రమేష్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కోపం కాదని, అది అతి ఉత్సాహమని ఆయన వాదించారు. నారా లోకేశ్ కూడా సాధారణ ఉత్సాహాన్ని కత్తిరించి వేరే విధంగా చూపించారని విమర్శించారు. జిల్లా యంత్రాంగం కూడా అక్కడ ఎలాంటి నిరుద్యోగ నిరసన జరగలేదని స్పష్టం చేసింది. ఇవన్నీ అధికార పక్షం నుంచి వచ్చిన వివరణలు. అయితే ఇక్కడ ఒక ముఖ్యమైన విషయాన్ని కూటమి నాయకత్వం కూడా అంగీకరించాలి. కార్యకర్తల అత్యుత్సాహం కూడా సభా క్రమశిక్షణ సమస్యే. కేంద్ర ఆర్థిక మంత్రి మాట్లాడుతున్న సమయంలో ముఖ్యమంత్రి స్వయంగా లేచి కార్యకర్తలను మందలించాల్సిన పరిస్థితి రావడం చిన్న విషయం కాదు. ''మా వాళ్లే.. ఉత్సాహంతో అరిచారు'' అని చెప్పి మొత్తం అంశాన్ని ముగించడం సరైన రాజకీయ స్పందన కాదు. ప్రజా వేదిక అనేది పార్టీ కార్యాలయం కాదు. అక్కడ ఉన్న అతిథికి, మాట్లాడుతున్న నాయకుడికి గౌరవం ఇవ్వడం అందరి బాధ్యత. రాజకీయ సభల్లో నినాదాలు సహజం. చప్పట్లు, జైకొట్టడం కూడా సహజమే. కానీ ప్రసంగాన్ని వినిపించకుండా చేయడం, రేలింగ్ ఎక్కడం, మైక్ వినిపించకుండా అడ్డుకోవడం మాత్రం ఉత్సాహం పేరుతో సమర్థించలేం. చంద్రబాబు అక్కడ స్పందించిన తీరు అందుకే ప్రాధాన్యం సంతరించుకుంది. తనకు రాజకీయంగా అనుకూలంగా ఉండే కార్యకర్తలే అయినా వారిని సమర్థించకుండా మందలించారు. ''బయటకు వచ్చాక ఎన్ని నినాదాలైనా ఇవ్వండి.. ఇక్కడ కాదు'' అన్న సందేశం సభా సంస్కృతిపై స్పష్టమైన అభిప్రాయాన్ని తెలియజేసింది. అయితే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. వేదిక ముందు భద్రత, కార్యకర్తల కూర్చునే విధానం, ముఖ్య అతిథుల ప్రసంగ సమయంలో నియంత్రణ వంటి అంశాలను కట్టుదిట్టం చేయాలి. ఒక చిన్న గందరగోళం తర్వాత ఒక చిన్న వీడియో దేశవ్యాప్తంగా రాజకీయ చర్చగా మారకుండా చూడటం కూడా ప్రభుత్వ నిర్వాహకుల బాధ్యతే.

నిరుద్యోగం నిజమే.. వీడియో సాక్ష్యం కాదు

కాంగ్రెస్ చేసిన రాజకీయ విమర్శలోనూ ఒక ముఖ్యమైన అంశాన్ని పూర్తిగా విస్మరించలేం. దేశంలో నిరుద్యోగ సమస్య ఉందా అంటే ఉంది. యువతలో ఉద్యోగాలపై ఆందోళన ఉందా అంటే ఉంది. ప్రభుత్వాలు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందా అంటే ఖచ్చితంగా ఉంది. ఈ అంశాలపై రాజకీయ పోరాటం జరగాలి. కానీ ఒక సభలో జరిగిన ముప్పై సెకన్ల వీడియోను దేశవ్యాప్తంగా నిరుద్యోగ యువత తిరుగుబాటుకు సాక్ష్యంగా చూపించడం సరైన పద్ధతి కాదు. నిజమైన నిరుద్యోగ సమస్యకు గణాంకాలు ఉన్నాయి. ఉద్యోగ ఖాళీలు ఉన్నాయి. నియామక ప్రక్రియలు ఉన్నాయి. యువత ఎదుర్కొంటున్న వాస్తవ సమస్యలు ఉన్నాయి. వాటిపై ఆధారాలతో చర్చ జరగాలి. ఒక వీడియోలో స్పష్టంగా వినిపించని నినాదాన్ని ఆధారంగా చేసుకుని ''యువత ఉద్యోగాలు అడిగింది'' అని ప్రకటిస్తే, నిజంగా ఉద్యోగాల కోసం పోరాడుతున్న యువత సమస్య కూడా రాజకీయ ప్రచారంలో కలిసిపోయే ప్రమాదం ఉంటుంది. అదే సమయంలో కూటమి కూడా నిరుద్యోగ సమస్యను పూర్తిగా పక్కన పెట్టకూడదు. మదనపల్లిలో లక్ష కోట్ల పెట్టుబడుల గురించి మాట్లాడుతున్నప్పుడు ఆ పెట్టుబడుల వల్ల స్థానిక యువతకు ఎన్ని ఉద్యోగాలు వస్తాయి? రైతులకు ఎంత ప్రయోజనం? స్థానిక వ్యాపారాలకు ఎలాంటి అవకాశాలు వస్తాయి? వంటి ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలి. పెట్టుబడి రావడం మొదటి అడుగు మాత్రమే. ఆ పెట్టుబడి స్థానిక ఆర్థిక వ్యవస్థలో ఉద్యోగాలుగా, ఆదాయంగా, కొత్త వ్యాపారాలుగా మారితేనే దాని అసలు ప్రయోజనం కనిపిస్తుంది. రాయలసీమ యువతకు ఉపాధి కావాలి. రైతులకు మంచి ధర కావాలి. వ్యవసాయ ఉత్పత్తులకు ప్రాసెసింగ్ సదుపాయాలు కావాలి. ఎగుమతులకు మార్గాలు కావాలి. ఈ అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్షానికి పూర్తి హక్కు. కానీ ప్రశ్నకు బలం రావాలంటే ఆధారం ఉండాలి. వీడియోకు రాజకీయ అర్థం ఇవ్వడం కంటే, యువతకు నిజంగా ఎన్ని ఉద్యోగాలు వచ్చాయో ప్రశ్నించడం మరింత ప్రభావవంతమైన రాజకీయ పోరాటం. అలాగే ప్రభుత్వం కూడా పెట్టుబడుల ప్రకటనలను ఉద్యోగాల గణాంకాలతో అనుసంధానించి ప్రజలకు స్పష్టత ఇవ్వాలి. అప్పుడు మదనపల్లి సభలోని అసలు ఉద్దేశం కూడా చర్చలో నిలుస్తుంది.





• ముప్పై సెకన్ల వీడియో.. పెద్ద పాఠం

మదనపల్లి ఘటన చివరికి ఒక పెద్ద రాజకీయ పాఠంగా మారింది. అసలు సభ ఉద్దేశం రాయలసీమ ఆర్థిక మార్పు. ఉద్యాన పంటలు, పెట్టుబడులు, పరిశ్రమలు, రైతు ఆదాయం, ఎగుమతులు, యువతకు ఉపాధి వంటి అంశాలు అక్కడ చర్చకు వచ్చాయి. కానీ సభ ముగిసిన తర్వాత ప్రధాన చర్చ మాత్రం ఒక ముప్పై సెకన్ల వీడియో చుట్టూ తిరిగింది. ఎవరు అరిచారు? ఎందుకు అరిచారు? ఎవరు మందలించారు? ఎవరు వీడియోను పోస్టు చేశారు? ఎవరు దాన్ని రాజకీయంగా వ్యాఖ్యానించారు? అన్నదే ప్రధానంగా మారింది. లక్ష కోట్ల పెట్టుబడుల చర్చను ముప్పై సెకన్ల వీడియో మింగేసింది. ఇదే సోషల్ మీడియా రాజకీయాల అసలు ప్రమాదం. దృశ్యం వేగంగా ప్రయాణిస్తుంది. దాని వెనుక ఉన్న పూర్తి వాస్తవం మాత్రం నెమ్మదిగా బయటకు వస్తుంది. అందుకే ప్రతిపక్షం విమర్శించేటప్పుడు ఆధారాలను పరిశీలించాలి. అధికార పక్షం సమర్థించేటప్పుడు కూడా వాస్తవాన్ని దాచకూడదు. మీడియా వీడియోను చూపేటప్పుడు దాని పూర్తి నేపథ్యాన్ని చెప్పాలి. సోషల్ మీడియా వినియోగదారులు అభిప్రాయం చెప్పేటప్పుడు బాధ్యతగా వ్యవహరించాలి. మదనపల్లి మధనం అంటే ఇదే. మొదటి దశలో సభలో జరిగిన ఘటన ఉంది. రెండో దశలో ఆ ఘటనకు కారణం ఏమిటన్న అంతర్మథనం ఉంది. మూడో దశలో ఆ ఘటనను రాజకీయంగా ఎలా ఉపయోగించుకున్నారన్న మేధోమథనం ఉంది. ఒకవైపు కార్యకర్తల అత్యుత్సాహం సభా మర్యాదను దెబ్బతీసింది. మరోవైపు అదే ఘటనను నిరుద్యోగ యువత ఆగ్రహంగా చిత్రీకరించడానికి ఆధారం సరిపోలేదు. మధ్యలో మాత్రం అసలు అంశాలు కనుమరుగయ్యాయి. ఉత్సాహానికి హద్దు ఉండాలి. రాజకీయ విమర్శకు ఆధారం ఉండాలి. ప్రభుత్వానికి సమాధానం చెప్పే బాధ్యత ఉండాలి. మీడియాకు వాస్తవాన్ని పరిశీలించే బాధ్యత ఉండాలి. మదనపల్లి ఘటనను ఒక పార్టీకి అనుకూలంగా, మరో పార్టీకి వ్యతిరేకంగా మాత్రమే చూడటం ఈ కథలోని అసలు పాఠాన్ని కోల్పోవడమే. నిజం ఒకవైపు.. రాజకీయ అర్థం మరోవైపు.. ఈ రెండింటి మధ్య తేడాను గుర్తించడమే ప్రజాస్వామ్య మేధోమథనం. లేదంటే ప్రతి ఈల ఒక నిరసనగా మారుతుంది. ప్రతి కేక ఒక తిరుగుబాటుగా కనిపిస్తుంది. ప్రతి వీడియో ఒక రాజకీయ ఆయుధంగా మారుతుంది. మదనపల్లి మనకు చూపించింది ఇదే. సభా క్రమశిక్షణ నుంచి సోషల్ మీడియా బాధ్యత వరకు, యువత ఉపాధి నుంచి రాజకీయ ప్రచారం వరకు ఎన్నో ప్రశ్నలను ఒక చిన్న ఘటన మన ముందుంచింది. ఇప్పుడు ఆ ప్రశ్నలకు రాజకీయ నినాదాలతో కాదు.. వాస్తవాలతో సమాధానం చెప్పాల్సిన సమయం.



అమెరికా–చైనా సంబంధాల్లో వస్తున్న మార్పులు భారత్‌కు ఒక కీలక సంకేతాన్ని ఇస్తున్నాయి. ఇప్పటివరకు వాషింగ్టన్ దృష్టిలో న్యూఢిల్లీ ప్రాధాన్యం పెరగడానికి చైనాతో ఉన్న వ్యూహాత్మక పోటీ ప్రధాన కారణాల్లో ఒకటి. ఇండో–పసిఫిక్ ప్రాంతంలో చైనా ప్రభావాన్ని సమతుల్యం చేయడం, సరఫరా గొలుసుల్లో చైనాకు ప్రత్యామ్నాయాన్ని సృష్టించడం, హిందూ మహాసముద్ర భద్రత, రక్షణ సహకారం వంటి అంశాల్లో భారత్ అమెరికాకు సహజ భాగస్వామిగా కనిపించింది. అయితే ఇప్పుడు పరిస్థితి కొంత మారుతోంది. డొనాల్డ్ ట్రంప్, షీ జిన్‌పింగ్ మధ్య తాజా చర్చలు అమెరికా–చైనా పోటీ ముగిసిందని చెప్పకపోయినా, అవసరమైన చోట ఇరు దేశాలు పరస్పర ప్రయోజనాల కోసం రాజీ పడగలవని స్పష్టం చేశాయి. వాణిజ్య సంధిని మరో రెండు నెలలు కొనసాగించడం, వ్యవసాయ వాణిజ్యంపై ప్రత్యేక చర్చలు జరపడం, అరుదైన ఖనిజాలు, పెట్టుబడులు, సాంకేతిక రంగాల్లో పరస్పర అవగాహనకు ప్రయత్నించడం ఈ మార్పుకు సంకేతాలు. ఇది పూర్తి సయోధ్య కాదు. ఇది "నియంత్రిత పోటీ". అంటే పోటీ కొనసాగుతుంది.. కానీ అది సంక్షోభంగా మారకుండా ఇరు దేశాల నేతలు తరచూ మాట్లాడుకుంటారు. ఈ పరిణామంలో భారత్ ఆలోచించాల్సిన అసలు విషయం ఒక్కటే. అమెరికా–చైనా మధ్య ఉద్రిక్తత పెరిగినప్పుడు భారత్ విలువ పెరగడం సహజం. కానీ ఆ ఉద్రిక్తత తగ్గినప్పుడు కూడా భారత్ విలువ అదే స్థాయిలో ఉండాలంటే ఏం చేయాలి? ఇదే ఇప్పుడు న్యూఢిల్లీ ముందున్న వ్యూహాత్మక ప్రశ్న. అమెరికాకు భారత్ అవసరమని చెప్పుకోవడం కంటే, భారత్ లేకుండా అమెరికా తన కీలక లక్ష్యాలను సాధించడం ఎందుకు కష్టమో ప్రపంచానికి చూపించాల్సిన సమయం వచ్చింది.


అమెరికా లెక్కలు మారుతున్న వేళ..



భారత్ ఇక తన బలాన్నే నమ్ముకోవాలా?

చైనా నీడ కాదు.. ◆ సొంత బలమే విలువ

అమెరికా–చైనా రాజీ.. ◆ భారత్‌కు న్యూ వార్నింగ్



తైవాన్ విషయంలో మారిన అమెరికా లెక్క

అమెరికా విధానంలో వచ్చిన మార్పును అర్థం చేసుకోవడానికి తైవాన్ ఉదాహరణ చాలనిపిస్తుంది. గతంలో తైవాన్ భద్రతకు అమెరికా మద్దతు చైనా వ్యతిరేక వ్యూహంలో కీలక భాగంగా ఉండేది. ఇప్పుడు అదే అంశం బీజింగ్‌తో చర్చల్లో ఒక బేరసారాల సాధనంగా మారుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. మేలో జరిగిన ట్రంప్-జిన్‌పింగ్ సమావేశం తర్వాత తైవాన్‌కు సుమారు 14 బిలియన్ డాలర్ల విలువైన ఆయుధాల సరఫరాపై నిర్ణయం నిలిచిపోయింది. తైవాన్‌కు ఆయుధాలు విక్రయించడం చైనాతో చర్చల్లో ఉపయోగపడే "నెగోషియేటింగ్ చిప్"గా ట్రంప్ పేర్కొన్న తీరు అమెరికా విధానంలో వచ్చిన మార్పును మరింత స్పష్టం చేసింది. తాజా చర్చల తర్వాత కూడా ఆయుధాల ఒప్పందంపై వెంటనే నిర్ణయం రాలేదు. చైనా వైపు నుంచి తైవాన్ స్వాతంత్ర్యానికి అమెరికా మద్దతు ఇవ్వకూడదన్న డిమాండ్ వినిపించింది. అమెరికా రాయబారి డేవిడ్ పెర్డ్యూ వ్యాఖ్యలు కూడా ఆసక్తికరంగా మారాయి. తైవాన్‌కు ఆయుధాల విక్ర యాన్ని సాధారణ వాణిజ్య చర్యగా చూపించే ప్రయత్నం జరిగినట్లు ఆయన వివరించారు. చైనా దృష్టిలో చూస్తే ఇది వ్యూహాత్మక లాభం. అమెరికా నుంచి తైవాన్‌కు ఆయుధాల సరఫరా ఆలస్యం కావడం బీజింగ్‌కు ప్రత్యక్ష ప్రయోజనం. అమెరికాకు మాత్రం వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు వంటి హామీలు లభిస్తున్నాయి. అయితే ఆ హామీలు ఎంతవరకు అమలవుతాయన్నది వేరే ప్రశ్న. ఇక్కడే అసలు విషయం బయటపడుతోంది. ఒక దేశం వద్ద బలమైన వ్యూహాత్మక సాధనం ఉంటే, అది చర్చల బల్లపై తన ప్రయోజనాలను కాపాడుకోగలదు. చైనా వద్ద అరుదైన ఖనిజాల నియంత్రణ ఉంది. అందుకే అమెరికా తన నిర్ణయాలను వేగంగా మార్చుకోవాల్సి వచ్చింది. భారత్ వద్ద కూడా ప్రపంచం విస్మరించలేని వ్యూహాత్మక బలాలు ఉండాలి. అదే లేకపోతే స్నేహం ఉన్నా బేరసారాల్లో స్థానం బలహీనపడే ప్రమాదం ఉంటుంది.

భారత్ విలువను అమెరికా నిర్ణయించకూడదు

అమెరికా తన భాగస్వామ్యాలను గతంతో పోలిస్తే భిన్నంగా చూడటం ప్రారంభించిందన్న అభిప్రాయానికి తాజా పరిణామాలు బలం చేకూరుస్తున్నాయి. ఒకప్పుడు భాగస్వామి దేశ భద్రత, ఆర్థిక ప్రయోజనాల కోసం అమెరికా రాజకీయ వ్యయం భరించేందుకు సిద్ధంగా ఉండేది. ఇప్పుడు మాత్రం ప్రతి భాగస్వామ్యానికి ఒక ధర, ఒక ప్రయోజనం, ఒక లెక్క అనే దృక్పథం బలపడుతోంది. ఈ మార్పును విలువ పునర్మూల్యాంకనంగా చూడవచ్చు. భారత్ ఇప్పటికే ఈ ధోరణిని అనుభవించింది. 2025లో అమెరికా భారత దిగుమతులపై సుంకాలను భారీగా పెంచింది. అదే సమయంలో చైనా అమెరికాపై అరుదైన ఖనిజాల ఎగుమతుల నియంత్రణను ఉపయోగించింది. ఫలితంగా వాషింగ్టన్ తన వైఖరిని పునఃపరిశీలించాల్సి వచ్చింది. ఈ రెండు పరిస్థితులను పోల్చితే ఒక తేడా స్పష్టమవుతుంది. చైనా వద్ద అమెరికాకు అత్యవసరమైన వ్యూహాత్మక వనరు ఉంది. భారత్ వద్ద అలాంటి తక్షణ ఒత్తిడి సాధనం పరిమితంగా ఉంది. ఇదే భారత్‌కు ప్రధాన పాఠం. అమెరికా నుంచి గౌరవం పొందాలంటే అమెరికా అవసరాలను మాత్రమే అర్థం చేసుకోవడం సరిపోదు. భారత్ వద్ద అమెరికా నిర్లక్ష్యం చేయలేని ఆర్థిక, సాంకేతిక, రక్షణ, సముద్ర, తయారీ సామర్థ్యాలు ఉండాలి. భారత్ చైనా కాదు. చైనాతో ఉన్న సంబంధాలను అమెరికా మాదిరిగా పూర్తిగా తెంచుకోవాల్సిన అవసరం కూడా లేదు. న్యూఢిల్లీ తన సార్వభౌమ ప్రయోజనాలకు అనుగుణంగా బీజింగ్‌తో సంభాషణ కొనసాగించగలదు. సరిహద్దు సమస్యలపై కఠిన వైఖరి కొనసాగిస్తూనే అవసరమైన చోట ద్వైపాక్షిక సంబంధాలను పునరుద్ధరించడం కూడా సాధ్యమే. ఇదే వ్యూహాత్మక స్వాతంత్ర్యం. అమెరికాతో రక్షణ సహకారం ఉండాలి. సాంకేతిక భాగస్వామ్యం పెరగాలి. వాణిజ్య సంబంధాలు బలపడాలి. అదే సమయంలో భారత్ తన నిర్ణయాలను వాషింగ్టన్ అభిప్రాయాలకు కట్టిపడేయకూడదు. భారత్ విలువను అమెరికా నిర్ణయించే పరిస్థితి కాకుండా, భారత్ తన విలువను తానే నిర్ణయించుకునే స్థితి రావాలి.

చైనా పోటీతో వచ్చిన ప్రయోజనం శాశ్వతం కాదు

భారత్ అమెరికాకు ఎందుకు అవసరమన్న ప్రశ్నకు సమాధానం కేవలం చైనాను ఎదుర్కోవడంగా ఉండకూడదు. గత కొన్నేళ్లలో చైనా నుంచి ఉత్పత్తి కేంద్రాలు ఇతర దేశాలకు తరలే సమయంలో భారత్‌కు పెద్ద అవకాశాలు వచ్చాయి. అమెరికా-చైనా వాణిజ్య ఉద్రిక్తతలు పెరగడం ఈ ప్రక్రియకు ఊతమిచ్చింది. భారత్ భారీ మార్కెట్, యువ జనాభా, తయారీ సామర్థ్యం, ఐటీ శక్తి కారణంగా ప్రత్యామ్నాయంగా ఎదగడానికి అవకాశం లభించింది. అయితే అమెరికా-చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గితే ఈ ప్రయోజనాల్లో కొంత భాగం తగ్గే అవకాశం ఉంది. అందుకే చైనా బలహీనపడినప్పుడు భారత్ బలపడటం కాకుండా, చైనా బలపడినా భారత్ తన స్థానాన్ని నిలబెట్టుకునే విధంగా ఆర్థిక నిర్మాణాన్ని మార్చుకోవాలి. చైనా-అమెరికా సంబంధాలపై ఆధారపడని భారత విలువను నిర్మించడమే అసలు లక్ష్యం కావాలి. హిందూ మహాసముద్రంలో భారత నౌకాదళ స్థానం, సముద్ర మార్గాల భద్రతలో భారత పాత్ర, భారీ స్థాయి తయారీ సామర్థ్యం, రక్షణ ఉత్పత్తుల విస్తరణ, అంతరిక్ష రంగం, డిజిటల్ మౌలిక వసతులు, ఫార్మా పరిశ్రమ, సాంకేతిక నైపుణ్యం, ప్రపంచంలోనే అతిపెద్ద వినియోగ మార్కెట్లలో ఒకటిగా ఉన్న స్థానం భారత్‌కు శాశ్వత బలాలు. వీటిని మరింత బలోపేతం చేయాలి. ప్రత్యేకంగా కీలక ఖనిజాలు, సెమీకండక్టర్లు, రక్షణ పరికరాలు, ఎలక్ట్రానిక్స్, శక్తి రంగాల్లో స్వయం ఆధారితత పెరగాలి. ఇతర దేశాలకు అవసరమైన ఉత్పత్తులు, సేవలు, సాంకేతికతను భారత్ అందించగలిగితేనే దాని అంతర్జాతీయ బేరసార శక్తి పెరుగుతుంది. చైనా తన అరుదైన ఖనిజాల ద్వారా చూపించిన బలం భారత్‌కు ఒక స్పష్టమైన పాఠం. వనరు మీ చేతిలో ఉంటేనే మాటకు బలం వస్తుంది.

ఒకే శిబిరం కాదు.. అనేక భాగస్వామ్యాలు

ప్రపంచ రాజకీయాల్లో భారత్ ముందున్న మరో కీలక మార్గం బహుముఖ భాగస్వామ్యాలు. అమెరికా భారత్‌కు అత్యంత ముఖ్యమైన భాగస్వాముల్లో ఒకటే. కానీ అమెరికాతో ఉన్న సంబంధం ఇతర దేశాలతో సంబంధాలకు ప్రత్యామ్నాయం కాకూడదు. యూరప్, జపాన్, ఆస్ట్రేలియా, ఆగ్నేయాసియా దేశాలు, గల్ఫ్ దేశాలు, రష్యా వంటి దేశాలతో భారత్ తన ప్రయోజనాలకు అనుగుణంగా సంబంధాలను కొనసాగించాలి. చైనాతో పోటీ ఉన్నా అవసరమైన అంశాల్లో చర్చలు కొనసాగాలి. రష్యాతో రక్షణ, ఇంధన సంబంధాలు ఉన్నాయి. అమెరికాతో సాంకేతికత, రక్షణ, పెట్టుబడుల సంబంధాలు పెరుగుతున్నాయి. యూరప్‌తో వాణిజ్య అవకాశాలు ఉన్నాయి. జపాన్, ఆస్ట్రేలియాతో ఇండో-పసిఫిక్ సహకారం ఉంది. ఈ మొత్తం వ్యవస్థను ఒకదాని కొకటి విరుద్ధంగా కాకుండా పరస్పరపూరకంగా నిర్మించుకోవాలి. భారత్ ఒక శిబిరానికి చెందిన దేశంగా కాకుండా, అనేక శక్తులు అవసరపడే స్వతంత్ర శక్తిగా ఎదగాలి. ఇదే భారత విదేశాంగ విధానానికి అసలు బలం. వాషింగ్టన్ బీజింగ్‌తో మాట్లాడితే న్యూఢిల్లీ భయపడాల్సిన అవసరం లేదు. అదే విధంగా న్యూఢిల్లీ బీజింగ్‌తో మాట్లాడితే వాషింగ్టన్‌కు వివరణ ఇవ్వాల్సిన అవసరం కూడా ఉండకూడదు. భారత్ తన జాతీయ ప్రయోజనాలను స్పష్టంగా నిర్వచించుకోవాలి. ఆ ప్రయోజనాలకు అనుగుణంగా భాగస్వాములను ఎంచుకోవాలి. అంతర్జాతీయ రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండకపోవచ్చు. కానీ శాశ్వత జాతీయ ప్రయోజనాలు మాత్రం ఉంటాయి. ఈ సూత్రాన్ని కేంద్రంగా చేసుకుని భారత్ తన తదుపరి దశ విదేశాంగ వ్యూహాన్ని రూపొందించాల్సిన అవసరం ఉంది.



ఇక వాషింగ్టన్ అడుగే కీలక పరీక్ష

తదుపరి కీలక పరీక్ష తైవాన్ ఆయుధాల ఒప్పందంపైనే ఉంటుంది. ట్రంప్ చైనా పర్యటన తర్వాత అమెరికా తైవాన్‌కు ఆయుధాల సరఫరాపై ఏ నిర్ణయం తీసుకుంటుందన్నది గమనించాల్సిన అంశం. నిర్ణయం ఇంకా వాయిదా పడితే, అమెరికా తన భాగస్వాముల ప్రయోజనాలను చైనాతో పెద్ద బేరసారాల్లో ఉపయోగించుకునే విధానం బలపడుతోందని అర్థం చేసుకోవచ్చు. ఒప్పందానికి ఆమోదం లభిస్తే, తాజా వాయిదా కేవలం చర్చల వ్యూహంలో భాగమని భావించవచ్చు. రెండు పరిస్థితుల్లోనూ భారత్‌కు ఒకే సందేశం ఉంటుంది. వాషింగ్టన్ తన ప్రయోజనాలను బట్టి నిర్ణయాలు మార్చుకుంటుంది. కాబట్టి న్యూఢిల్లీ కూడా తన ప్రయోజనాల ఆధారంగా వ్యూహాలను మార్చుకోవాలి. అమెరికా–చైనా పోటీ తీవ్రంగా ఉన్నప్పుడు భారత్ ప్రాధాన్యం పెరగడం ఒక అవకాశం. కానీ అదే పోటీ తగ్గినప్పుడు భారత్ ప్రాధాన్యం తగ్గితే అది వ్యూహాత్మక బలహీనత. భారత్ తన ఆర్థిక శక్తిని పెంచాలి. రక్షణ తయారీని విస్తరించాలి. సముద్ర శక్తిని బలోపేతం చేయాలి. కీలక సాంకేతికతలో స్వయం ఆధారితత సాధించాలి. ప్రపంచ సరఫరా గొలుసుల్లో కీలక స్థానం సంపాదించాలి. ఇతర దేశాలు భారత్‌ను తప్పించుకోలేని స్థాయిలో మార్కెట్, ఉత్పత్తి కేంద్రం, సాంకేతిక భాగస్వామి, భద్రతా శక్తిగా మార్చుకోవాలి. అప్పుడు అమెరికా–చైనా సంబంధాలు ఎలా మారినా భారత్ విలువ తగ్గదు. భారత్ చైనా నీడలో అమెరికాకు అవసరమైన దేశంగా కాకుండా, ప్రపంచ శక్తులకు తన సొంత బలంతో అవసరమైన దేశంగా ఎదగాలి. వాషింగ్టన్ లెక్కలు మారడం భారత్‌కు ముప్పు కాదు. ఆ మార్పును ముందుగానే గుర్తించకుండా పాత అంచనాలకే కట్టుబడి ఉండటమే అసలు ముప్పు. ఇప్పుడు న్యూఢిల్లీ చేయాల్సింది అమెరికా తనను ఎంత విలువైనదిగా చూస్తుందో లెక్కించడం కాదు. ప్రపంచం మొత్తం భారత్‌ను ఎంతగా అవసరపడేలా చేయగలమో లెక్కించడం. అదే రేపటి భారత విదేశాంగ విజయానికి అసలు కొలమానం.



భారత మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ గా స్మృతి మంధాన

భారత మహిళ క్రికెట్? జట్టు కెప్టెన్?గా సీనియర్ ఓపెనర్ స్మృతి మంధాన నియమితులయ్యారు. భారత మహిళా క్రికెట్ జట్టు సారథ్యం నుంచి హర్మన్ ప్రీత్ కౌర్ వైదొలిగిన నేపథ్యంలో ఆమె స్థానంలో స్మృతి మంధానను కెప్టెన్‌గా నియమిస్తూ బీసీసీఐ మంగళవారం ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా స్మృతి మంధానకు బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్, కార్యదర్శి దేవజిత్ సైకియా శుభాకాంక్షలు తెలిపారు. భారత మహిళా క్రికెట్ జట్టులో అత్యంత అనుభవజ్ఞులైన క్రీడాకారిణుల్లో ఒకరైన మంధాన, 2013 నుంచి జాతీయ జట్టులో సభ్యురాలిగా కొనసాగుతూ ఈ బాధ్యతను చేపట్టారు. ఆమె గతంలో 18టీ20, లు, నాలుగు వన్డేలలో భారత జట్టుకు నాయకత్వం వహించారు. భారత జట్టుకు నాయకత్వం వహించే బాధ్యత తనకు అప్పగించడంపై స్మృతి మంధాన స్పందించారు. ఇది తనకు దక్కిన ప్రత్యేకమైన గౌరవంగా ఆమె పేర్కొన్నారు. తనకు వచ్చిన ఈ అవకాశం ఎంతో విలువైందిగా భావిస్తానని, అలాగే, తనకు మద్దతుగా నిలిచి నమ్మకం ఉంచిన బీసీసీఐ, సెలక్టర్లు, సహచర క్రికెటర్లకు స్మృతి కృతజ్ఞతలు తెలిపారు. భారత మహిళా క్రికెట్? జట్టును మరింత ముందుకు తీసుకెళ్లేందుకు తనవంతు కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు. అదే సమయంలో గత కొన్నేళ్లుగా సారథ్యం వహించిన హర్మన్ ప్రీత్ సేవలను స్మృతి అభినందించారు. గొప్ప నిబద్ధతతో జట్టును ముందుకు నడిపించడంలో హర్మన్? కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఈ నెలలో జింబాబ్వేతో స్వదేశంలో జరిగే టీ20, వన్డే సిరీస్‌లకు స్మృతి మంధానను సారథిగా వ్యవహరించనున్నారు. టీ20ల్లో షెఫాలి వర్మ, వన్డేల్లో దీప్తి శర్మ వైస్ కెప్టెన్లుగా వ్యవహరించనున్నారు. అయితే, రెండు జట్లలోనూ హర్మన్‌ప్రీత్‌కు చోటు దక్కింది. రాయ్‌పుర్ వేదికగా ఈ నెల 16, 18, 20 తేదీల్లో టీ20 సిరీస్ జరుగనుంది. 23, 25, 28 తేదీల్లో వడోదర వన్డే సిరీస్‌కు అతిథ్యమివ్వనుంది. టీ20 జట్టులో ప్రతీకా రావల్‌కు చోటు దక్కలేదు. కానీ నికీ ప్రసాద్, మిన్ను మణి, అనుష్క శర్మ జింతిమని కలితాలను జట్టులోకి తీసుకున్నారు. వీరంతా ఆస్ట్రేలియా మహిళల జట్టుతో ఇటీవల జరిగిన సిరీస్‌లలో ఆడారు. ఇక, స్మృతి మంధాన విషయానికొస్తే, 29 ఏళ్ల మంధాన దేశవాళీ, ఫ్రాంచైజీ క్రికెట్‌లో నాయకురాలిగా గణనీయమైన విజయాన్ని సాధించారు ఈ విజయాలే ఆమెకు భారత జట్టు పూర్తిస్థాయి నాయకత్వ బాధ్యతలు దక్కేలా చేయడంలో కీలక పాత్ర పోషించాయని చెప్పవచ్చు. మరోవైపు, స్మృతి మంధాన నియామకంపై మిథున్ మన్హాస్ అభినందనలు తెలిపారు. స్మృతిపై పూర్తి నమ్మకం ఉందని, ఆటపై ఆమెకు ఉన్న అనుభవం ఈ కొత్త బాధ్యతలో జట్టుకు ఎంతో మేలు చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. స్మృతి సమర్థవంతంగా కెప్టెన్సీ బాధ్యతలను సమర్థంగా నిర్వహించగలరని దేవజిత్ సైకియా పేర్కొన్నారు. స్మృతి సాధించిన విజయాని ఆయన ప్రస్తావించారు.



18 స్థానాలు ఎగబాకిన శ్రేయస్ అయ్యర్

కెరీర్ బెస్ట్ 7వ ర్యాంక్ సాధించిన అయ్యర్

ఐసీసీ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్లు సత్తా చాటారు. టీమిండియా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తన కెరీర్‌లోనే అత్యుత్తమ ర్యాంకును అందుకోగా, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకున్నాడు. వెస్టిండీస్‌తో లక్నో వేదికగా జరిగిన మ్యాచ్‌లో అద్భుత శతకం సాధించిన శ్రేయస్ అయ్యర్, టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఏకంగా 18 స్థానాలు ఎగబాకి 7వ స్థానంలో నిలిచాడు. నిన్న జరిగిన ఆ మ్యాచ్‌లో శ్రేయస్ కేవలం 43 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్సర్లతో అజేయంగా 102 పరుగులు చేసి జట్టుకు 8 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని అందించాడు. ఈ ప్రదర్శనతో అతను టీ20ల్లో భారత్ తరఫున మూడో అత్యుత్తమ ర్యాంకు బ్యాటర్‌గా నిలిచాడు. తాజా ర్యాంకింగ్స్‌లో ఇషాన్ కిషన్ (1), అభిషేక్ శర్మ (2) తొలి రెండు స్థానాల్లో ఉండగా.. తిలక్ వర్మ 10వ స్థానంలో ఉన్నాడు. దీంతో టీ20 బ్యాటింగ్ టాప్ 10లో నలుగురు భారత ఆటగాళ్లు చోటు దక్కించుకోవడం విశేషం. మరోవైపు వన్డే ఫార్మాట్‌లో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తన అగ్రస్థానాన్ని మరింత సుస్థిరం చేసుకున్నాడు. వెస్టిండీస్‌తో గువాహటిలో జరిగిన రెండో వన్డేలో అజేయంగా 223 పరుగులు చేసిన గిల్, తన కెరీర్‌లోనే అత్యధికంగా 841 రేటింగ్ పాయింట్లను అందుకున్నాడు. విజయవంతమైన వన్డే ఛేదనలో ఇదే అత్యధిక వ్యక్తిగత స్కోరు కావడం గమనార్హం. ఇదే జాబితాలో మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ఒక స్థానం దిగజారి మూడో ర్యాంకుకు పడిపోయాడు. అదే సిరీస్‌లో అజేయ శతకం (129) బాదిన వికెట్ కీపర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ తిరిగి టాప్ 10లోకి ప్రవేశించాడు. బౌలింగ్ విభాగంలో ఆఫ్ఘనిస్థాన్ లెగ్ స్పిన్నర్ రషీద్ ఖాన్ మళ్లీ అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. పాకిస్థాన్ బౌలర్ అబ్రార్ అహ్మద్‌ను వెనక్కి నెట్టి రషీద్ 8వ సారి నంబర్ 1 ర్యాంకును అందుకున్నాడు.

అగార్కర్ వల్లే భువీ కంబ్యాక్ ఆగిపోయిందా?

టీమిండియా స్వింగ్ సుల్తాన్ భువనేశ్వర్ కుమార్ దాదాపు నాలుగేళ్ల తర్వాత మళ్లీ భారత జట్టులోకి రీఎంట్రీ ఇవ్వడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. న్యూజిలాండ్‌తో జరగనున్న టీ20 సిరీస్‌కు ఎంపిక చేసిన జట్టులో భువికి చోటు దక్కడం అభిమానులకు ఊరటనిచ్చింది. అయితే ఇన్నాళ్లూ ఆయనను జట్టులోకి తీసుకోకపోవడానికి మాజీ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కరే ప్రధాన కారణమంటూ ఒక దిగ్భ్రాంతికర కథనం వెలుగులోకి వచ్చింది. అగార్కర్ పదవీ కాలం ముగియడం, ప్రజ్ఞాన్ ఓజా నేతృత్వంలోని తాత్కాలిక సెలెక్షన్ కమిటీ రావడం వెనువెంటనే జరగడంతో భువి కమ్‌బ్యాక్ సాధ్యమైంది. గత కొంతకాలంగా ఐపీఎల్, దేశవాళీ క్రికెట్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్నప్పటికీ భువనేశ్వర్ కుమార్‌ను అగార్కర్ సెలెక్షన్ కమిటీ వరుసగా పక్కన పెడుతూ వచ్చింది. భవిష్యత్తు అవసరాల కోసం కేవలం యంగ్ ఫాస్ట్ బౌలర్లను మాత్రమే ప్రోత్సహించాలని అగార్కర్ గట్టిగా భావించడమే దీనికి కారణమని తెలుస్తోంది.





భారత క్రికెట్‌కు 'రో-కో' ఒక వరం

పాకిస్థాన్ మాజీ పేసర్ సోహైల్ తన్వీర్

టీమిండియా సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ జట్టులో కొనసాగడం భారత క్రికెట్‌కు దొరికిన ఒక వరం అని పాకిస్థాన్ మాజీ ఫాస్ట్ బౌలర్ సోహైల్ తన్వీర్ ప్రశంసించాడు. వారిద్దరి అపార అనుభవం జట్టుకు ఎంతో మేలు చేస్తుందని, రాబోయే 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని వారి సేవలు అత్యంత కీలకమని అభిప్రాయపడ్డాడు. ఇటీవల ఏఎనఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ సోహైల్ తన్వీర్ ఈ వ్యాఖ్యలు చేశాడు. "విరాట్ కోహ్లీ గణాంకాలే అతని సత్తా ఏంటో చెబుతాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులకు అతను ఎన్నో మధురమైన జ్ఞాపకాలను అందించాడు. కోహ్లీ వీలైనంత ఎక్కువ కాలం ఆడటం భారత క్రికెట్‌కు నిజంగా ఒక వరం" అని ఆయన అన్నాడు. ఇదే విషయాన్ని రోహిత్ శర్మకు కూడా వర్తింపజేస్తూ, వయసును ప్రతికూలంగా చూడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశాడు. 2024 జూన్ లో టీ20 ప్రపంచకప్ గెలిచిన తర్వాత కోహ్లీ, రోహిత్ పొట్టి ఫార్మాట్‌కు, 2025 మేలో టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఇద్దరూ కేవలం వన్డే ఫార్మాట్‌పైనే దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో తన్వీర్ మాట్లాడుతూ.. "సీనియర్ ఆటగాళ్లకు తమ ఆటను



ఆదరణ కోల్పోతున్న బిగ్ బాస్

షోపై స్టార్లకు ఆసక్తి తగ్గిందా..!?

తెలుగు బుల్లితెరపై ఒకప్పుడు భారీ క్రేజ్ సంపాదించిన బిగ్ బాస్ షోపై ఇప్పుడు ఆసక్తి తగ్గుతోందా అనే చర్చ మొదలైంది. ముఖ్యంగా సినీ రంగానికి చెందిన గుర్తింపు ఉన్న నటులు, ప్రముఖులు ఈ రియాలిటీ షోలో పాల్గొనేందుకు గతంలో చూపిన ఉత్సాహాన్ని ఇప్పుడు చూపడం లేదనే ప్రచారం వినిపిస్తోంది. బిగ్ బాస్ ద్వారా తమకు భారీ పాపులారిటీ వస్తుందని భావించే రోజులు మారుతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు విస్తరించడంతో సెలబ్రిటీలకు ప్రేక్షకులతో నేరుగా కనెక్ట్ అయ్యే అవకాశాలు పెరిగాయి. దీంతో బిగ్ బాస్ హౌస్‌లోకి వెళ్లాల్సిన అవసరం అంతగా లేదనే భావన కొందరిలో కనిపిస్తోందని టాక్. మరోవైపు ప్రతి సీజన్‌లో కొత్త కంటెస్టెంట్లు, వివాదాలు, టాస్కులతో ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం కొనసాగుతోంది. అయితే ప్రముఖ స్టార్లు దూరంగా ఉంటే షోపై ఆసక్తిని నిలబెట్టుకోవడం నిర్వాహకులకు సవాలుగా మారవచ్చనే చర్చ సాగుతోంది. ప్రస్తుత పరిస్థితులు నిజంగా బిగ్ బాస్‌కు ఆదరణ తగ్గుతున్న సంకేతాలా, లేక సెలబ్రిటీల ఎంపికలో వచ్చిన మార్పు మాత్రమేనా అనేది రాబోయే సీజన్లతోనే స్పష్టమయ్యే అవకాశం ఉంది.



రష్మికను కదిలించిన కథ

హృదయాన్ని హత్తుకున్న రణబాలి

భావోద్వేగాలతో నిండిన సినిమా 'రణబాలి'. చిత్రాన్ని చూసిన అనంతరం నటి రష్మిక మందన్న తన స్పందనను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. సినిమా తనను ఒకేసారి హృదయపూర్వకంగా ఆనందానికి గురిచేసిందని, మరోవైపు తీవ్ర భావోద్వేగానికి లోనయ్యేలా చేసిందని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా కథలోని భావోద్వేగాలు, పాత్రల ప్రయాణం తనపై బలమైన ప్రభావం చూపాయని రష్మిక వెల్లడించారు. సాధారణంగా సినిమాలపై స్పందించే సమయంలో నటీనటులు కథ, నటన, దర్శకత్వం వంటి అంశాలను ప్రస్తావిస్తుంటారు. అయితే 'రణబాలి' విషయంలో తనకు కలిగిన అనుభూతినే రష్మిక ప్రధానంగా వివరించడం ఆసక్తిని పెంచింది. సినిమా చూస్తున్న సమయంలో కొన్ని సందర్భాలు హృదయాన్ని హత్తుకున్నాయని, మరికొన్ని సన్నివేశాలు బాధను కలిగించాయని ఆమె అభిప్రాయపడ్డారు. అందుకే ఈ చిత్రాన్ని 'హృదయాన్ని హత్తుకునే, హృదయాన్ని బద్దలు చేసే' అనుభవంగా అభివర్ణించారు. రష్మిక వంటి ప్రముఖ నటి నుంచి వచ్చిన ఈ ప్రశంస 'రణబాలి'పై ప్రేక్షకుల్లో ఆసక్తిని మరింత పెంచే అవకాశం ఉంది. సినిమా కథలోని భావోద్వేగ బలం ప్రేక్షకులను ఎంతగా ప్రభావితం చేస్తుందో ఆమె స్పందన స్పష్టంగా తెలియజేస్తోంది. మొత్తంగా 'రణబాలి' తనను బలంగా కదిలించిందని రష్మిక చెప్పిన తీరు సినిమాకు మంచి ప్రచారంగా మారింది.



రూ.5 కోట్లు పెట్టుబడి.. రూ.250 కోట్ల నష్టం!

పెట్టింది కొద్దే.. నష్టం మాత్రం భారీగా రాజ్‌పాల్ యాదవ్‌కు ఎదురైన ఊహించని కష్టాలు





సినిమా రంగంలో విజయాలు ఎంత వేగంగా వస్తాయో, వైఫల్యాలు అంతే భారీగా దెబ్బతీస్తాయి. ప్రముఖ నటుడు రాజ్‌పాల్ యాదవ్ తన జీవితంలో ఎదుర్కొన్న ఆర్థిక కష్టాల గురించి వెల్లడించిన మాటలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. ఒక ప్రాజెక్ట్ కోసం తాను సుమారు రూ.5 కోట్లు పెట్టుబడి పెట్టానని, చివరకు అది తనపై దాదాపు రూ.250 కోట్ల నష్టభారం మిగిల్చిందని ఆయన చెప్పినట్లు కథనం పేర్కొంది. ఈ నష్టం కేవలం ఒక సినిమా ఫలితం మాత్రమే కాకుండా, పెట్టుబడులు, అప్పులు, ఆర్థిక బాధ్యతలు ఎలా జీవితాన్ని పూర్తిగా మార్చగలవో చూపించే ఉదాహరణగా మారింది. సినీ రంగంలో పేరు, అవకాశాలు ఉన్నా ఆర్థిక నిర్ణయాల్లో జాగ్రత్త లేకపోతే పరిస్థితులు ఎంత దారుణంగా మారతాయో రాజ్‌పాల్ అనుభవం స్పష్టం చేస్తోంది. తాను సంపాదించిన దానికంటే ఎన్నో రెట్లు ఎక్కువ నష్టాన్ని ఎదుర్కోవాల్సి రావడం తన జీవితంలో అత్యంత కఠినమైన దశగా నిలిచిందని ఆయన వ్యాఖ్యలు సూచిస్తున్నాయి. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సినీ వర్గాల్లో మాత్రమే కాకుండా ప్రేక్షకుల్లోనూ ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

టాక్స్ దెబ్బకు జనం సినిమా హాల్స్‌కు రారు

సినీ పరిశ్రమకు షాక్ తప్పదు

సినీపొలిస్ ఎండీ దేవాంగ్ సంపత్ హెచ్చరిక

సినిమా తెరపై వెలిగే వెలుగుల వెనుక ఇప్పుడు పన్ను భారం చీకట్లు కమ్ముకుంటున్నాయి. టికెట్‌పై పన్నును ఏకంగా 570 శాతం పెంచే ప్రతిపాదనపై సినీ పరిశ్రమలో ఆందోళన మొదలైంది. ఈ ప్రభావం నేరుగా ప్రేక్షకుడి జేబుపైనే పడుతుందని, టికెట్ ధర పెరిగితే థియేటర్ల వైపు వచ్చే అడుగులు తగ్గే ప్రమాదం ఉందని సినీపొలిస్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సభ్యుడు దేవాంగ్ సంపత్ హెచ్చరించారు. ఆయన మాటల్లో ఆందోళన కంటే ఒక వాస్తవం ఎక్కువగా వినిపించింది. భారత ప్రేక్షకుడు టికెట్ ధర విషయంలో ఎంతో సున్నితంగా ఉంటాడని, సగటు టికెట్ ధర కేవలం రూ.3-4 పెరిగినా ఫుట్ ఫాల్ తగ్గుతున్నట్లు తమ పరిశోధనల్లో కనిపించిందని చెప్పారు. ఇప్పటికే కొవిడ్‌కు ముందు స్థాయికి థియేటర్ ప్రేక్షకుల రాక పూర్తిగా చేరలేదని గుర్తుచేశారు. పన్ను పెరిగితే ప్రేక్షకులు తగ్గడం, దాంతో నిర్మాతలు, థియేటర్ నిర్వాహకులు, మాల్ యజమానులు మాత్రమే కాదు ప్రభుత్వ ఆదాయంపైనా ప్రభావం పడొచ్చని వివరించారు. ముఖ్యంగా చిన్న బడ్జెట్ సినిమాలకు ఈ భారం మరింత ఇబ్బందిగా మారొచ్చని అభిప్రాయపడ్డారు. సినిమా రంగానికి కావాల్సింది అదనపు పన్నులు కాదు.. పెట్టుబడులను ప్రోత్సహించే విధానాలని దేవాంగ్ సంపత్ స్పష్టం చేశారు. 'వన్ నేషన్.. వన్ ట్యాక్స్' విధానంతో సరళమైన పన్ను వ్యవస్థ ఉండాలని కోరారు.

This newspaper is Owned and Published by **GUNDEBOINA VENKANNA** from 2-7-76, GURUKRUPA COMPLEX, UPPAL, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500047. Phone Number: 9440906108.
Editor: **GUNDEBOINA VENKANNA** and Printed at 1-5-431/20/4, JONNABANDA, OLD ALWAL, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500010.
PRGI REGD No.: **TGBIL/26/A6717**. www.rajyasamskarana.com.